Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 216 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 02-09-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## షాంఘైలో దౌత్య విజయం



- పహల్గామ్ దాడిని ఖండించిన షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు
- ఏ దేశమూ ఉగ్రవాదులకు ఊతం ఇవ్వరాదని పిలుపు ఉగ్రవాదంపై జరిపే పోరు మానవీయ కోణంలో సాగే విధ్యుక్తధర్మంగా అభివర్ణన

2

## ప్రజలను మోసం చేసేవాళ్లే గొప్ప లీడర్లు: నితిన్ గడ్కరీ



- రాజకీయాలపై మరోసారి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు
- తాను పనిచేసే రంగంలో నిజం మాట్లాడటం నిషిద్ధమని వ్యాఖ్య
- షార్ట్‌కట్‌లు జీవితాన్ని షార్ట్‌గా కట్ చేస్తాయని ప్రజలకు హితవు

2

# ఎంపిలు విజ్ఞులు ఆలోచించే ఓటేస్తారు



హైదరాబాద్: ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో పడబోతోంది అని ఉప రాష్ట్రపతి 'ఇండి' కూటమి అ భ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సం ఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా చిత్తు కాగితం కాదని అన్నారు. ఉప రాష్ట్రపతి పదవికి జరగబోయే ఎ న్నికలో కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండి' అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రె డ్డి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప రిచయం చేసేందుకు పిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సో మవారం ఒక హొటల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, కాం గ్రెస్ ఎంపిలు, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, సి పిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొన్నారు. మజ్లీస్ నుంచి ఎవరూ హాజరుకాలేదు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రసంగిస్తూ తనపై విమర్శలు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటానని కొందరు అనుకుంటున్నారని, అయితే తాను వెనక్కి తగ్గేదేలే అని ఆయన తెలిపారు. తనను విమర్శించే వారు సల్వాజుడుంపై తాను ఇచ్చిన తీర్పును చదవాలని ఆయన సూచించారు. తాను ఇచ్చిన తీర్పును 11 మంది న్యాయవాదులు చదివి ఒక్క వాక్యం కూడా మార్చలేదని అన్నారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడే వారు ముందుగా అది చదవాలని ఆయన తెలిపారు. నేను ప్రతిపక్ష అభ్యర్థిని..

తాను 'ఇండి' కూటమి అభ్యర్థిని కాదని, ప్రతిపక్షాల అభ్యర్థినని ఆయన తెలిపారు. తాను ఏ పార్టీ సభ్యత్వం తీసుకోను అని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాజ్యాంగ వ్యవస్థలు మాసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవశ్యకతం ఉందన్నారు. తాను ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నానని ఆయన తెలిపారు. పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాల గురించి మాట్లాడుతానని అన్నారు. రాజకీయ ముళ్ళ కిరీటం ఎందుకని కొందరు అడుగుతున్నారని, వారందరికీ ఇదే నా సమాధానం అని ఆయన రాజ్యాంగాన్ని చూపించారు. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయమైంది కాదని అన్నారు. లోగడ తాను ఐదు సార్లు రాజ్యాంగంపై ప్రమాణం చేశానని ఆయన గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగానికి లోబడి ఉండడమే కాదు, దానిని కాపాడడం కూడా తన బాధ్యత అని అన్నారు. ఓటు వేసే ప్రతి పౌరుడు పరోక్షంగానో రాజకీయ అభిప్రాయాన్ని కలిగి ఉంటారని ఆయన తెలిపారు. దేశ ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులని ఆయన అన్నారు. ఓటర్ల జాబితా చిత్తు కాగితం కాదని ఆయన తెలిపారు. తమకు ఇష్టం ఉన్న వారి పేర్లు రాస్తాం, ఇష్టం లేని వారి పేర్లు రాయమంటే కుదరదని అన్నారు.

మెజారిటీ ఉంది కదా అని ఏది పడితే అది చట్టం చేయలేమని అన్నారు. ఉదాహరణకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రేపటి నుంచి ప్రతిపక్షాల నేతలందరూ తల కిందకు చేసి కాళ్ళు పైకెత్తి నడవాలని చట్టం చేయలేవని అన్నారు. ఏదైనా రాజ్యాంగ సూత్రాలకు లోబడి ఉంటాయని ఆయన వివరించారు. రాజ్యాంగం మసకబారిపోతున్నదని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తాను రాజ్యాంగ పరిరక్షకునిగా ఉంటానని ఆయన తెలిపారు. అందుకే ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు అంగీకరించానని ఆయన చెప్పారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాను మాట్లాడే విధానంలో మార్పు కనిపిస్తున్నదని ఢిల్లీలో ఓ విలేకరి తనను ప్రశ్నించగా, 'నేను ముదిరిపోయాను..' అని సమాధానమిచ్చానని ఆయన

మిగతా 2లో



## హరీశ్ వల్లే కెసిఆర్ పై మరక

- కాళేశ్వరం అవినీతిలో హరీశ్‌దే కీలక పాత్ర అందుకే ఆయనను ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు
- మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు
- నాపై ఎన్ని కుట్రలు చేసినా నోరు మెదపలేదు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రా జెక్ట్ నిర్మాణంలో జరిగిన అవినీతిలో హరీశ్‌రావుది కీలక పాత్ర అని మాజీ సిఎం కెసిఆర్ కు మార్తె, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం విషయంలో ఐదేళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా%?% ? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పు డు జరిగిన అవినీతి కారణంగా ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించారని గుర్తు చేశా రు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బా ధ్యుడిని చేస్తూ రేవంత్ ప్రభుత్వం తన తండ్రిపై సిబిఐ విచారణ వేసిందని, అందుకు తన కడుపు మండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సిఎం కెసిఆర్‌కు అవినీతి మరక ఎట్లా వచ్చిందో బిఆర్ఎస్ శ్రేణులు ఆలోచించాలని కోరారు. జస్టిస్ పిసి ఘోష్ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం కాళేశ్వరం అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలని నిర్ణయించిన

మిగతా 2లో



## వచ్చే వందేళ్లు తెలంగాణకు నష్టం చేసే కుట్ర : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**సత్యమేవ జయతే - హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణభవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన.. సీబీఐ విచారణ తెలంగాణకు వచ్చే వందేళ్ళు నష్టం చేసే కుట్ర అని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన తర్వాత రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ విషం చిమ్మారని ఆరోపించారు. కిషన్ రెడ్డి లేఖతో ఎన్డీఎస్ఏ వచ్చిందన్నారు. కాళేశ్వరం

మిగతా 2లో

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్



2లో

**హైదరాబాద్:** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మల్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని

## కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో నిరాశ



2లో

- కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణ జరిపిస్తామన్న సీఎం
- సీబీఐ విచారణ ఆపాలంటూ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ పిటిషన్
- తక్షణ విచారణకు నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం



2

## కాళేశ్వరంపై కుట్ర.. నీళ్లన్నీ ఆంధ్రాకే: కేటీఆర్

- కాళేశ్వరం దర్యాప్తును సీబీఐకి అప్పగించాలనుకోవడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ఇది ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసే కుట్ర అని సంచలన ఆరోపణ

## మూడు రోజుల పాటు భారీ వర్షాలు



2లో



2లో

## బతుకమ్మ కార్నివాల్

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



2లో

# ఎంపిలు విజ్ఞులు ఆలోచించే ఓటేస్తారు

చెప్పగానే ముఖ్యమంత్రితో సహా అందరూ పెద్దగా నవ్వారు.
ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత తీర్పు చెప్పేందుకు అవకాశం ఉంటుంది కదా? అలాగే ఇరు పక్షాల బలబలాలు తెలుసుకున్నాకే ఎన్నికల బరిలోకి దిగారా? అని ప్రశ్నించగా, తాను బలబలాలను లెక్కించలేదన్నారు. విజ్ఞులైన ఎంపిలు అన్నీ ఆలోచించే ఓట్లు వేస్తారని ఆయన సమాధానమిచ్చారు. ఏదైతేనేం చూద్దాం అని ఒక అడుగు ముందుకేశానని అన్నారు. ఎన్డీయే అభ్యర్థి బిసి అని, మీరు ఓసి అనే విమర్శ ఉంది కదా? అని ప్రశ్నించగా, కులంతో సంబంధం లేదన్నారు. నక్సల్స్ బాధిత కుటుంబ సభ్యులు మీకు ఓటు వేయవద్దని పిలుపు ఇచ్చారని ప్రశ్నించగా, వారికి మాట్లాడే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఆయన చెప్పారు. ఎన్నికల సందర్భంగా డబ్బుల పంపిణీ గురించి ప్రశ్నించగా, ఇప్పుడు ఉప రాష్ట్రపతి ఎన్నిక గురించే అడగాలని జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఎన్డీయే కూటమికి బలమైన ఛాలెంజ్ విసిరామని అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 లోక్‌సభ, 18 మంది రాజ్యసభ సభ్యులు ఆత్మప్రభోదానుసారంగా ఓటు వేయాలని ఆయన కోరారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి తదితరులు జాతీయ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారని, ఇప్పుడు తెలుగు బిడ్డ పోటీ చేస్తున్నందున తెలుగువారందరూ సహకరించాలని ఆయన కోరారు. 'ఇండి' కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి గురించి కేంద్ర హెూం శాఖ మంత్రి, ఇతర బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని ఆయన చెబుతూ నక్సలిజం అనేది ఒక ఫిలాసఫీ, విధానమని అన్నారు. కొంత మందికి నచ్చవచ్చు, కొంత మందికి నచ్చకపోవచ్చు అని ఆయన తెలిపారు. అంత మాత్రాన అంతం చేస్తామంటే ఎలా? అని ఆయన ప్రశ్నించారు. ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా చేయడం ఆశ్చర్యం కలిగించిందన్నారు.
సిపిఐ నేత డాక్టర్ కె. నారాయణ ప్రసంగిస్తూ ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇప్పుడు పెళ్ళి కొడుకు అని సంభోదించడంతో అందరూ నవ్వారు. అందాల రాముడు, న్యాయకోవిదుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపించారని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నక్సలైట్ అని కొంత మంది వ్యాఖ్యానించడం సంతోషమేనని అన్నారు. ఆపరేషన్ కగార్‌లో పెట్టి ఏమైనా చేస్తారేమోనన్న భయం ఉందని, అయితే ప్రజాస్వామ్యం బలంగా ఉందని ఆయన తెలిపారు. ఉప రాష్ట్రపతిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపొందితే రాజ్యాంగానికి మేలు జరుగుతుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ఇండి కూటమిలో లేని పార్టీలూ మద్దతునిస్తున్నాయని తెలిపారు. ఇదిలాఉండగా అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపిలందరికీ లేఖ రాశారు. ఈ లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి అనుమతుల జారీ విషయంలో జాప్యంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎండిఏ పరిధిలో బిల్డ్ నౌ కింద పనుల అనుమతుల విషయంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం సమీక్షించారు. బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం, ఇతర అనుమతుల విషయంలో ఉద్దేశపూర్వకంగా కొందరు అధికారులు అలసత్వం చూపుతున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అనుమతుల జాప్యంలో ఆలస్యానికి కారకులను గుర్తించి వారిని సరెండర్ చేయాలని హెచ్ఎండిఏ కార్యదర్శి ఇలంబర్తిని సిఎం ఆదేశించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ విభాగం అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయని వాటిని ఎంతమాత్రం సహించేది లేదని సిఎం హెచ్చరించారు. హెచ్ఎండిఏ పరిధిలోని చెరువులు, నాలాల, ఇతర నీటి వనరులకు సంబంధించి లైడార్ సర్వేను తక్షణమే చేపట్టాలని సిఎం ఆదేశించారు. సమగ్రమైన వివరాలున్నప్పుడు మాత్రమే ఎటువంటి వివాదాలకు తావుండదని సిఎం అన్నారు. . ఈ సమీక్షలో హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# హరీశే వల్లే కెసిఆర్ పై మరక

నేపథ్యంలో సోమవారం కల్వకుంట్ల కవిత మీడియా సమావేశం నిర్వహిస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. అవినీతి అనకొండల మధ్య కెసిఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్‌సి కవిత కంటతడి పెట్టుకున్నారు. ఎవరి వల్ల, ఎందుకోసం కెసిఆర్‌కు అవినీతి మరక అంటిందో గుర్తించాలని సూచించారు. కెసిఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్ల ఆయనకు చెడ్డపేరు వచ్చిందని అన్నారు. తన మాటల వల్ల బిఆర్ఎస్ శ్రేణులకు కోపం రావొచ్చని తెలిపారు. అప్పుడప్పుడూ వాస్తవాలు మాట్లాడుకుని మందు తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. మాజీ ఎంపి సంతోష్ కుమార్, మాజీ మంత్రి హరీష్‌రావు, మేఘా కృష్ణారెడ్డి వల్లనే కెసిఆర్‌కు చెడ్డపేరు వచ్చిందని ఆరోపించారు. కెసిఆర్ జనం కోసం పనిచేస్తే వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పని చేశారని మండిపడ్డారు. హరీష్‌రావు, సంతోష్ తనపై ఎన్నో సార్లు కుట్రలు చేశారని, తనపై ఎన్ని కుట్రలు చేసినా ఏం మాట్లాడినా నోరు మెదపలేదని అన్నారు. కానీ, ఇప్పుడు కెసిఆర్ బిడ్డగా ఎంతో బాధపడుతున్నట్లు తెలిపారు. హరీష్‌రావు, సంతోష్ వెనుక సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారని కవిత ఆరోపించారు. రేవంత్‌రెడ్డి, హరీష్‌రావు, సంతోష్ మధ్య లోపాయకారి ఒప్పందం ఉందని విమర్శించారు. హరీష్‌రావు, సంతోష్‌ను రేవంత్ ఏమీ అనరు అని, తన తండ్రిపైనే బాణం వేస్తారని అన్నారు. కెసిఆర్ మీద సిబిఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటీ..? లేకపోతే ఏంటీ..కెసిఆర్ దాకా వచ్చాక పార్టీ ఉంటే ఏంటి.. పోతే ఏంటీ..అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ వయసులో కెసిఆర్ సిబిఐ విచారణ ఎందుకు ఎదుర్కోవాలా..? అని ప్రశ్నించారు. కెసిఆర్ రాజకీయాల్లో ఇన్నేళ్లు ఉన్నా ఆస్తులు సంపాదించుకోలేదని, డబ్బులపై కెసిఆర్‌కు ఏనాడు ఆశ లేదని పేర్కొన్నారు. తన తండ్రికి డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు అని, తన తండ్రి పరువు పోతే తమకు బాధ ఉంటుందని కానీ, వాళ్లకు ఎందుకు ఉంటుందని అన్నారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిందని పేర్కొన్నారు. తన లేఖ బయటకు వచ్చినా తాను ఎవరి పేర్లు బయటపెట్టలేదని స్పష్టం చేశారు. ఇంజినీర్ల వెనుక ఎవరున్నారో ఎందుకు విచారణ చేయట్లేదకాళేశ్వరంలో పనిచేసిన ముగ్గురు ఇంజినీర్ల వద్ద వందల కోట్ల సంపద ఉందని ఎంఎల్‌సి కవిత అన్నారు. కాళేశ్వరం ఇంజినీర్ల ఆస్తులపై ఎందుకు విచారణ జరిపించట్లేదని, ఎసిబికి చిక్కిన ఇంజినీర్ల వెనుక ఎవరున్నారో ఎందుకు విచారణ చేయట్లేదని నిలదీశారు. బిఆర్ఎస్‌ను ఇబ్బందులకు గురిచేసిన అవినీతి అనకొండలను ఉపేక్షించొద్దని కోరారు. హరీష్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. వాళ్ల సోషల్ మీడియా బ్యాచ్ రేపట్నుంచి తనపై దుష్ప్రచారం చేస్తారని, సోషల్ మీడియాలో తనపై నరకం చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కెసిఆర్ అంటే మహానాయకుడు అని దేశవ్యాప్త పేరు ఉందని, రేపట్నుంచి కెసిఆర్ పేరు చెబితే సిబిఐ పేరు కూడా వినిపిస్తుందని అన్నారు. పెద్దసార్ వద్దకు వచ్చాక కాంప్రమైజ్ అయ్యే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. తనని రేవంత్‌రెడ్డి, బిజెపి, బండి సంజయ్ నడిపిస్తున్నారని రేపట్నుంచి అంటారని జోస్యం చెప్పారు. తనది కెసిఆర్ బ్లడ్ అని, తాను స్వతంత్రంగా ఉంటానని చెప్పారు. ఒకరు నడిపిస్తే నడిచే వ్యక్తిని కాదని వెల్లడించారు. కాళేశ్వరంలో చిన్న భాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్టు చేస్తున్నారని కవిత మండిపడ్డారు.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రం లో ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి రూ.122 కోట్లు విడుదల చేశా మని డిప్యూటీ సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని, ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొంది స్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారితో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమ కూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజే స్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. హైటెక్ సిటీ పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లు ఏర్పాటు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. మహిళలు ఆర్థి కంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ పడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారని, ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సెర్ప్ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# షాంఘైలో దౌత్య విజయం

తియాంజిన్ (చైనా) : పాకిస్థాన్ ప్రధాని సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భా రత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై స హకార శిఖరాగ్ర సదస్సు (ఎస్‌సిఒ) సంయుక్త తీర్మానంలో స్పందన వె లువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్ర స్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభా వం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్దావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్ కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ట్రంప్ భారీ సుం కాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. రష్యా, ఉక్రెయిన్, పాకిస్థాన్ నేతలు కూడా హాజరయి నఈ సదస్సు సమీక్షల తరువాత సోమవారం సంయుక్త తీర్మాన ప్రకటన వెలువరించారు. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్నీ ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు వి చారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్దావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు , ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. మానవాళికి ముప్పు తెచ్చిపెట్టే ఉన్మాద చర్యలపై ఉపేక్ష ఎటువంటి పరిస్థితులకు దారితీస్తుంది? అనేక దేశాలు ఉగ్రవాద చర్యలతో తల్లడిల్లాయి. ఇప్పటికీ ఉగ్రవాద నిర్మూలన కొలిక్కి రాలేదు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు , కలిసికట్టు పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మం అన్నారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు వెలువరించారు. ఉగ్రవాదానికి సొంత ప్రయోజనాల కోసం మద్దతు నిచ్చే కొన్ని దేశాలు మనకు ఆమోదయోగ్యమా? వాటిని ఆరాధ్యప్రదంగా చూసుకుందామా? అని నిలదీశారు. ఉగ్రవాదంపై వేర్వేరు స్పందనలు, ద్వంద్వ ప్రమాణాలతో మరింత నష్టం జరుగుతుందని తేల్చిచెప్పారు. జట్టుగా నిలిస్తేనే ఉగ్రవాదం ఆటకట్టు అవుతుందన్నారు. ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు.

# ప్రజలను మోసం చేసేవాళ్లే గొప్ప లీడర్లు: నితిన్ గడ్కరీ

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.
వివరాల్లోకి వెళితే, నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. "ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది. అందుకే నిజాయతీ, విశ్వసనీయత వంటి విలువలను పాటించాలి" అని ఆయన హితవు పలికారు.
సమాజంలో నిజం, అంకితభావం వంటి విలువలు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తాయని గడ్కరీ పేర్కొన్నారు. అంతిమంగా నిజమే గెలుస్తుందని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజకీయాలపై తన మార్క్ సెటైర్లు వేశారు. గడ్కరీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ప్రభుత్వ నిర్ణయాలపై కోర్టులను ఆశ్రయించడం వల్లే పరిపాలనలో క్రమశిక్షణ పెరుగుతోందని అన్నారు. మంత్రులు చేయలేని పనులను న్యాయస్థానాలు చేయిస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా మంచి పనులు చేసే నేతలకు గౌరవం, చెడు పనులు చేసేవారికి శిక్షలు ఉండవని గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయిన విషయం తెలిసిందే.

## వచ్చే వందేళ్లు తెలంగాణకు

## నష్టం చేసే కుట్ర : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ప్రాజెక్టును కట్టకుండా కేసులు వేసిన చంద్రబాబు కుట్ర సీబీఐ విచారణ వెనుక ఉందని మండిపడ్డారు.
ఆయన ఇంకా మాట్లాడుతూ.. 'పీసీ ఘోష్ కమిషన్ రూ.6 కోట్లు రికవరీ చేయాలని చెప్పింది. 20వ నంబర్ పిల్లర్ గురించి అడగవద్దని కమిషన్‌కు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన ఈఎన్సీలు, చీఫ్ ఇంజనీర్లపై ఏసీబీ కేసులు పెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుకూలంగా అధికారులు ఎవరూ మాట్లాడవద్దని రేవంత్ రెడ్డి అధికారులను బెదిరించారు. పీసీ ఘోష్ కమిషన్ మహాదేవ్ పూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఎందుకు విచారణ చేయలేదు..? విజిలెన్స్ రిపోర్టులో 18 మంది ఇంజనీర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని చెప్పారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు ఇచ్చింది' అని ఆరోపించారు.
'సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారు. పాల్వాయి హరీష్ డాక్టరేట్‌పై అనుమానం ఉంది. పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్‌లో హాస్పిటల్ పెట్టి పేద ప్రజలను దోచుకుంటున్నారు. మహాదేవ్‌పూర్ పీఎస్‌లో వచ్చిన ఫిర్యాదుపై రేవంత్ రెడ్డి సిట్ ఏర్పాటు చేయాలి. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్న కాంగ్రెస్, బీజేపీ నేతలపై సిట్ వేయాలి. అమృత్ టెండర్ల కుంభకోణంపై కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. డీపీఆర్ లేని కొడంగల్, నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌పై, 600 కోట్ల కోడిగుడ్ల స్కామ్‌పై సీబీఐ విచారణ జరగాలి' అని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.
'తెలంగాణ సంపదను రేవంత్ రెడ్డి ఏపీకి దోచిపెడుతున్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ సాయంతో ప్రతిపక్షాలు లేకుండా చేయాలని మోదీ చూస్తున్నారని రాహుల్ గాంధీ దేశం మొత్తం చెబుతున్నారు. రాహుల్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి అప్పగిస్తున్నారు. గోదావరి జలాలపై తెలంగాణ ప్రజల హక్కులను కాలరాసే కుట్ర జరిగింది. మోదీ, చంద్రబాబు స్క్రిప్టును రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు. బీఆర్ఎస్‌ను నాశనం చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలపై బీఆర్ఎస్ పోరాటం చేస్తోంది' అని చెప్పారు.
కాగా ఈ ప్రెస్ మీట్‌లో కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఇంతియాజ్ అహ్మద్, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, బీ ఆర్ఎస్ నేతలు ఆజం అలీ, అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు భారీ వర్షాలు

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దిశ మార్చుకుందని దీంతో రాబోయే 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ ప్రభావంతో మూడు రోజుల పాటు ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో అక్కడక్క భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, జనగాం, కామారెడ్డి, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నల్గొండ, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ ఇచ్చింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ అలర్ట్ ఇవ్వగా పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో నిరాశ

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణను నిలిపివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తమపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని వారు తమ పిటిషన్‌లో కోరారు. అయితే, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టడానికి, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్‌ను సాధారణ కేసుల మాదిరిగానే విచారిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు విచారణ చేపడతామని తెలిపింది. అప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వలేమని కూడా కోర్టు తేల్చి చెప్పింది. విచారణ సందర్భంగా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపిస్తామని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై సుదీర్ఘ చర్చ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రమేయం ఉన్నందున, సీబీఐ విచారణే సరైనదని ప్రభుత్వం అభిప్రాయపడింది. అసెంబ్లీ తీర్మానం చేసిన మరుసటి రోజే (ఈరోజు) కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో రేపు జరగనున్న హైకోర్టు విచారణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన

## ఎత్తివేయాలి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయరాదనే నిబంధనను ఎత్తివేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. సోమవారం శాసన మండలిలో మాట్లాడిన ఆయన ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీసీలు, ఎస్సీలు, ఎస్టీల్లోని మరింత మందికి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు. బీసీల అంశంపై సభలో చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్ అడ్డుతగలడం సరికాదన్నారు. 70 ఏళ్లుగా బీసీలకు అన్యాయం జరుగుతోందని, ఈ సభ కనీసం తమ బాధ వినాలన్నారు.

## బతుకమ్మ కార్నివాల్

హైదరాబాద్ : టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు కార్నివా ల్ స్థాయిలో నిర్వహించనున్నట్లు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీనవనితలు పుట్టిన నేల ఓరుగల్లు అని ఆమె తెలిపారు. అటువంటి వరంగల్ జిల్లాలో బతుకమ్మ వేడుకలను మొదటిసారిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామమని ఆమె తెలిపారు. తాను, మంత్రి సీతక్క, టూరిజం ఎండి క్రాంతి ముగ్గు రం మహిళమేనని, టూరిజం శాఖ తరపున నిర్వహించే తొలి బతుకమ్మ వేడుకలను విజయవం తం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సోమవారం సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, టూరిజం కార్పొరేషన్ ఎండి వల్లూరి క్రాంతి, సాంస్కృతిక విభాగం సంచాలకులు మామిడి హరికృష్ణ, బతుకమ్మ పండుగ నిర్వాహకురాలు దిల్లీశ్వరితో కలిసి మంత్రి కొండా సురేఖ సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళు తోందన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆట, పాటలతో జరుపుకునే గొప్ప పండుగ మన బతుకమ్మ అని, ఇది అత్యంత ప్రాచీనమైనదని మంత్రి సీతక్క పేర్కొన్నారు.
ఈ పండుగ పువ్వులనే కాదు, చెరువులను కూడా పూజించే పండుగ అన్నారు. ఈ బతుకమ్మ సందర్భంగా మన పెద్దలను కూడా పూజిస్తామన్నారు. ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రకరకాల పూలను ఒక్కచోట అలంకరించి బతుకమ్మగా కొలవడం తెలంగాణ ప్రత్యేకత అని మంత్రి తెలిపారు. 9 రోజుల పాటు 9 వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. బతుకమ్మ కూడా తెలంగాణ టూరిజానికి అలాంటి బ్రాండ్ ఐడెంటిటీ ఇస్తుందని మంత్రి తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో పర్యాటక రంగంలో రూ.15,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించామని, దీనివల్ల కనీసం మూడు లక్షల మందికి అదనంగా ఉపాధి కల్పించవచ్చని ఆయన తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షించడంలో దేశంలో తొలి ఐదుస్థానాల్లో తెలంగాణను నిలపడం రాష్ట్ర ఆదాయంలో 10 శాతం, అంతకంటే ఎక్కువగా టూరిజం నుంచి వచ్చేలా చూడటం ఈ లక్ష్యాల్లో భాగమని ఆయన తెలిపారు. 21వ తేదీన వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ ప్రారంభమవుతుంది. 22వ తేదీ నుంచి 24 వరకు, ప్రతి రోజు 3-4 జిల్లాల్లోని ముఖ్య ఆలయాలు, పర్యాటక, సాంస్కృతిక ప్రదేశాల్లో వేడుకలను నిర్వహిస్తారు. దీంతోపాటు ట్యాంక్ బండ్ వద్ద 27వ తేదీన -బతుకమ్మ కార్నివల్ ఈవెనింగ్, 28వ తేదీన ఎల్‌బి స్టేడియంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రయత్నం, 10,000ల కంటే ఎక్కువ మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు, 29వ తేదీన ఉత్తమ బతుకమ్మ పోటీ (పీపుల్స్ ప్లాజా వద్ద), 29వ తేదీన %-% ఐటీ రంగం ఉద్యోగులు, ఆర్‌డబ్ల్యూఏల పోటీ, 30వ తేదీన -ట్యాంక్ బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, ఫ్లోరల్ హెూళి, 'బతుకమ్మ సైకిల్ రైడ్ (సెప్టెంబర్ 28వ తేదీ) 'మహిళల బైకర్స్ రైడ్ (సెప్టెంబర్ 29వ తేదీ) 'వింటేజ్ కార్ ర్యాలీ (సెప్టెంబర్ 30వ తేదీ), సెప్టెంబర్ 25వ తేదీ నుంచి 4 రోజుల పాటు మాదాపూర్‌లో స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ థీమ్‌తో ఆర్ట్ క్యాంప్, సరస్ బజార్ -పీపుల్స్ ప్లాజాలో మహిళల స్వయం సహాయక సంఘాలతో కార్యక్రమం, బతుకమ్మ ఆకారంలో అలంకరించిన ఫ్లోట్స్‌ను-హుస్సేన్ సాగర్‌లో విడుదల చేయనున్నారు.

## అకాల వర్షాలకు నీట మునిగిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి





సత్య మేవ జయతే. మనూర్గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారులినాగల్ గిద్ద మండలం ఆదత్ పూర్, వడదామా మరియు ఎస్గి గ్రామాల రైతుల పంట పొలాలు సింగూర్ నీటిలో మున్నా కురిసిన వర్షానికి వరి, పత్తి, పెసరు, మినుము తదితర పంటలు నీట మునిగి రైతులు చాలా నష్టపోయారని వారికి పంట నష్టపరిహారం ఎకరానికి 20,000 రూపాయలు మరియు ప్రతి వర్షాకాలం సింగూర్ నీటి ద్వారా ఈ గ్రామాల రైతులు చాలా పంట నష్టపోతున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా ప్రతి సంవత్సరం ఎకరాకు 10,000 రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలని లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే గారితో పాటు పంట నష్టపోయిన రైతులు బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి గారిని మర్యాదపూర్వంగా కలిసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సత్య మేవ జయతే బినారాయణ ఖేడ్హైదరాబాద్ పట్టణంలోని తాజ్ కృష్ణాలో ఈరోజు ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి గారి పరిచయం మరియు ఉపరాష్ట్రపతి ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కృషికై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం గౌరవ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఉపరాష్ట్రపతి ఎమ్మెల్సీ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు మరియు సహచర ఎమ్మెల్యేల బృందం మరియు ఎమ్మెల్సీలు పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## భారీ వర్షాలకు పంట నష్ట పోయిన రైతులు

### మనూరు మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర పాటిల్



సత్య మేవ జయతే మనూర్ భారీ వర్షాల కారణంగా పంట నష్ట పోయిన రైతులకు సోమవారం మనూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రెడ్డి,మనూరు మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ రైతులతో కలిసి సుమారుగా 100 ఎకరాల వారకు నీట మునిగి నష్టపోయిన పంటలను పరిశీలించారు.తోరణాల్ గ్రామంలో వర్షాల వల్ల మంజీరా నది ప్రవాహం పెరిగి 100 ఎకరాల వరకు పంట నీట మునిగి నష్టం వాటిల్లిందన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల చిన్న కుంటలు,చెరువు కట్టలు తెగి చాలాచోట్ల పంట నష్టం,ఆస్తి నష్టం జరిగిందన్నారు. ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా రైతులకు న్యాయం జరిగేల చూడాలని కోరారు. వారితోపాటు గ్రామ నాయకులు ఖలీద్, హనుమంత్ రెడ్డి,సంజీవ్ కుమార్,రాహుల్ పటేల్,జగన్నాథ్,రామారావు,ఇమామ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ....

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ - చిమ్ముల గోవర్ధన్ రెడ్డి..

సత్యమేవ జయతే – గుమ్మడిదల గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామ మాజీ ప్రజా ప్రతినిధుల కోరిక మేరకు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... చదువు విలువ తెలుసుకున్న ప్రతి ఒక్కరు సంపాదనలో కొంత భాగాన్ని సేవ కార్యక్రమాలకు కేటాయించే గుణం ఉండాలని అప్పుడే ఏమైనా అనుకోని ఇబ్బందులు వచ్చినప్పుడు భగవంతుడు వారికి అండగా ఉంటారని సూచించారు. ఎవరైనా నిరుపేదలు చదువులు చదివించక ఇబ్బందులు పడుతున్న వారు తనను ఆశ్రయిస్తే తన వంతు సహాయం ఎల్లప్పుడూ అందజేస్తాన్నారు. తను ఒకప్పుడు ఈ సీఎం డ్రైవర్గా పనిచేస్తూ పోటీ తత్వంతో కష్టపడి ఉన్నత శిఖరానికి చేరుకున్నానన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే ఉన్నత స్థాయిల్లో ఉన్నారని తెలిపారు విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి గ్రామా పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మండల ఎంఈఓ రాంబాబు, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి,




ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముద్దంగుల గోపాల్, శ్రీచూర్ణం చక్రపాణి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ ఏ కృష్ణ, ఆలేటి వెంకట్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మడపతి గణేష్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రావు, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ పాదం విద్యార్థులు పిజిఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్, వికారాబాద్ బి.జె.ఆర్. చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ఆనంద్ %కాలేశ్వరం నిర్మాణానికి అయిన ఖర్చు 94 వేల కోట్లలోపే ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నాయకులు లక్ష కోట్లు అవినీతి జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.రైతులు యూరియా కోసం రోడ్లెక్కి నిరసనలు చేస్తున్నా, కాంగ్రెస్ మాత్రం ప్రజల సమస్యలను పక్కన పెట్టి అసెంబ్లీలో అవాస్తవ ఆరోపణలతో కాలేశ్వరం పేరుపెట్టి ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు.

రైతులకు మద్దతుగా నిలిచిన తమపై మర్పల్లి, వికారాబాద్ తదితర పోలీస్ స్టేషన్లలో తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, "ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో తెలంగాణా రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ మెంబరు శుభప్రద్ పటేల్ వికారాబాద్ టౌన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# గణనాథుడి కృపతో అన్నదాన మహోత్సవం





### గాజుల రామారం డివిజన్ పోచమ్మబస్తిలో అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 1,సత్యమేవ జయతే:– గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధి పోచమ్మబస్తిలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏకదంత యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొని గణనాథుడిని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, పటేల్ గారి గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, దాసు, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేష్, శేఖర్, భరత్, జీవన్, ఉల్లాస్ రెడ్డి,అనిల్, వంశీ, సాయి నవదీప్, కార్తీక్, ఉపేందర్, శివ, జర్నలిస్టులు పెంటయ్య, పీట్ల శివకుమార్, యాకుబ్,గణేష్, నరేష్, జెల్ల శివ, పాండు ముదిరాజ్, శివ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోండి.. పీసీ ఘోష్ కమిషన్ సిఫార్సు

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించబడిన మూడు కీలక బ్యారేజీల (అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ) వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి, మాజీ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి స్మితా సభర్వాల్‌పై ఆరోపణలు ముదురుతున్నాయి. ఈ నిర్మాణాల్లో ఆమె పాత్ర ప్రధానమని, తన విధుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. అంతేకాకుండా, ఆమెపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

– సమాధానాల్లో వ్యత్యాసాలు

కమిషన్ విచారణలో బ్యారేజీల ప్రతిపాదనలను క్యాబినెట్ ముందు ఉంచారా అని అడిగినప్పుడు, మొదట స్మితా సభర్వాల్ "అవును" అని సమాధానం ఇచ్చారు. అయితే సంబంధిత జీవోలో ఆ వివరాలు లేవని గుర్తు చేసినప్పుడు, తన జవాబును మార్చి "నాకు తెలియదు" అని చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. ఈ వైఖరి ఆమె సమాధానాల్లో స్పష్టతలేమి ఉన్నట్లు కమిషన్ గమనించింది.

– వాదనలు, ఆధారాలు

విచారణ సమయంలో స్మితా సభర్వాల్ ఈ నిర్మాణాల ప్రణాళిక లేదా నాణ్యత నియంత్రణలో తనకు సంబంధం లేదని వాదించారు. అయితే ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి హోదాలో ఆమె



నీటిపారుదల శాఖకు పలు లేఖలు పంపిన రికార్డులు, అధికారులతో సమీక్షలు నిర్వహించిన ఆధారాలు కమిషన్ ఎదుట ఉంచబడ్డాయి. దీంతో ఆమె వాదనలు తప్పుడు అని నిర్ధారించబడింది.

– నిర్లక్ష్యంపై స్పష్టమైన విమర్శలు

కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 11 ప్రశ్నలకు సమాధానం ఇవ్వమని అడిగినప్పటికీ, చాలా సందర్భాల్లో ఆమె "తెలియదు" అని తప్పించుకున్నారని పేర్కొంది. ముఖ్య పదవిలో ఉన్నప్పటికీ తన బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదని, ప్రజా ప్రయోజనాలను విస్మరించిందని కమిషన్ కఠినంగా విమర్శించింది. ఈ ఆధారాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, స్మితా సభర్వాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సు చేసింది.

సత్యమేవ జయతే



## పెండింగ్ సమస్య లు పరిష్కారం చేయాలి. కలెక్టర్.ప్రతీక్ జైన్..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కడా అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకుండా పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... సోమవారం కడా అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ....కడా అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల బడ్జెట్ ను కేటాయించి నీధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. మంజూరైన పనులకు ప్రొసీడింగ్స్ ఇచ్చినప్పటికీ పనులు మొదలు పెట్టకపోవడానికి గల కారణాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం కాకుండా జాప్యం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులు చేసే క్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్త లతో పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టవలసిన మోడ్రన్ టాయిలెట్ ల నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కేజీబీవీ లలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సౌకర్యవంతగా ఉండేందుకు పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. రోడ్ల నిర్మాణాలు చేపట్టే క్రమంలో ముందస్తుగానే ఇరిగేషన్, విద్యుత్తు, మిషన్ భగీరథ, అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పనులకు పూనుకోవాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలో చేపట్టే పనులు నాణ్యతతో ఆదర్శంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఇ శ్రీనివాస్ రెడ్డి , ఇఇ సత్యనారాయణ రెడ్డి, సీపీఓ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ రవి కుమార్, జిల్లా అటవీ అధికారి జ్ఞానేశ్వర్ లతో పాటు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు..

### మైసిగండి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...కడ్తాల్ మండలం మైసిగండి దేవాలయాన్ని సందర్శించి మైసమ్మ అమ్మవారికి పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు. స్పీకర్ ప్రసాద్ కుమార్ గారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### ఉపరాష్ట్రపతి ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారిని కలిసిన పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా. ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేస్తున్న ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారిని హైదరాబాద్ తాజ్ కృష్ణలో సీఎం రేవంత్ రెడ్డి గారు,డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క గారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు,పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గార్లతో పాటు కలిసిన పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నేత నారాయణ గారు,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు,తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ గారు,కర్ణాటక రాజ్యసభ సభ్యుడు నసీర్ హుస్సేన్ గారితో పాటు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# గణనాథుడి కృపతో అన్నదాన మహోత్సవం

### గాజుల రామారం డివిజన్ పోచమ్మబస్తిలో అన్నదాన కార్యక్రమం





కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 1,సత్యమేవ జయతే:- గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధి పోచమ్మబస్తిలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏకదంత యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొని గణనాధుడిని దర్శించుకుని అన్నప్రసాదాలను స్వీకరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్, పటేల్ గారి గోపాల్ గౌడ్, ప్రజాజ్వాల ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఘనంగా నిర్వహించారని, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందేలా, ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, దాసు, వెంకట్ రెడ్డి, సింహాద్రి, మల్లేష్, శేఖర్, భరత్, జీవన్, ఉల్లాస్ రెడ్డి,అనిల్, వంశీ, సాయి నవదీప్, కార్తీక్, ఉపేందర్, శివ, జర్నలిస్టులు పెంటయ్య, పీట్ల శివకుమార్, యాకుబ్,గణేష్, నరేష్, జెల్ల శివ, పాండు ముదిరాజ్, శివ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బస్తాల కొరకు గత 20 రోజుల నుండి నిరక్షణ





సత్య మేవ జయతే. శంకరం పేట్ఈరోజు ఉదయం 5 గంటల నుండి క్యూలో నిలబడి వేచి చూస్తున్న రైతుల బాధలు తెలుసుకొని లిగౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి వచ్చి అగ్రికల్చర్ అధికారులతో, సొసైటీ వారితో మాట్లాడి ప్రజలకు యూరియా ఇబ్బంది లేకుండా చూడాలని... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి పాలనలో రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని... గత బి ఆర్ ఎస్ హాయంలో ఒక్కరోజు కూడా యూరియా ఇబ్బంది లేకుండా ప్రజలు ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు వచ్చి ఏం ఆర్ పి ధరలకే కొనుక్కున్నారని... కానీ ప్రస్తుతం 20 రోజుల నుండి సొసైటీ లో యూరియా లేక రైతులు నానా అవస్థలు పడుతూ... ఎరువుల దుకాణాల్లో ఇష్టం వచ్చిన ధర లో రైతులను దోచుకుంటున్నారని... మళ్లీ యూరియా తో పాటు ఇంకేదైనా కొంటేనే యూరియా ఇస్తామని... ప్రజలకు అవసరం లేని నానో యురియాని అమ్ముతున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు...
ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ రైతు బంధు సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, సీనియర్ నాయకులు మాణిక రెడ్డి, మాజీ ఎంపీటీసీ దత్తు, భూత్కూరి సుభాష్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య, సంగ్రామ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు కుంటలు కబ్జా చేస్తూ మాఫియగా మారిన రియల్ ఎస్టేట్









సత్య మేవ జయతే. బి నారాయణ ఖేడ్నాగలిగిద్ద మండలం వల్లూరు ముక్తాపూర్ మావినెల్లి గ్రామపంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫార్మ్ ల్యాండ్స్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూ నాగలిగిద్ద మండలం వల్లూరు గ్రామపంచాయతీ లో సి ఆర్ ఆర్ ఫార్మ్ ల్యాండ్ వందల ఎకరాలు పేరుతో ఇమామ్ పటేల్ చెరువు కుంట చెక్ డ్యాము ను కూడా కబ్జా చేయడం జరిగింది అలాగే ముక్తాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 68 సర్వే నంబర్ లో గల మన ఊరు పేరుతో డిటిసిపి లేఅవుటు పర్మిషన్ తీసుకోవడం జరిగింది అన్నట్టుగా పెద్ద బ్యానర్ వేసి వార వారం మీటింగ్ లో పెట్టి భోజనాలు ఏర్పాటు చేసి టూర్ పేరుతో హైదరాబాదు నుండి ప్రజలను తీసుకొచ్చి ఒక దగ్గర చూయించి ఇంకో దగ్గర రిజిస్ట్రేషన్ చేస్తున్నారు అలాగే గుంటలు లెక్క కొనుగోలు చేసిన వారికి మేము ఎర్రచందనం మొక్కలు పెంచి వాళ్లకు 50% లాభాలు ఇచ్చే విధంగా మా కంపెనీ చూస్తుందని చెప్పుకొచ్చారు మన ఊరు యజమాన్యం గతంలో ముక్తాపూర్ సంబంధించిన చెరువు ఏదైతే ఉందో దాన్ని కబ్జా చేయడం జరిగింది కబ్జా చేయడంతో ముక్తాపూర్ గ్రామస్తులు జంతువులు మేపడానికి వెళితే నీళ్లు తాగడానికి కూడా జంతువులకు కుంట లేకుండా పోయింద వారు ఆవేదన వ్యక్తం చేశారు దీంతోపాటు మావి నెల్లి అరవింద ఫామ్ ల్యాండ్ యజమాన్యం అక్రమంగా బోర్డులు పెట్టి ఒక దగ్గర ల్యాండ్ చూపించి మరో దగ్గర రిజిస్ట్రేషన్ చేస్తున్న పరిస్థితి ఉంది గతంలో మనూరు మండలం కు సంబంధించి శెల్గెర లో భూమి చూయించి నాగలిగించే మండలం పరిధిలో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది ఆరోజు బాధ్యులతో మాట్లాడితే మాకు అక్కడ చూయించి ఇక్కడ రిజిస్ట్రేషన్ చేపిస్తున్నారని సిపిఎం నాయకులతో మాట్లాడడం జరిగింది ఇదేంటి అని అరవింద యజమానంతో మాట్లాడితే అది పొరపాటు అయింద మళ్లీ ఇలాంటి తప్పులు జరగావని చెప్పుకొచ్చారు అలాగే కొనుగోలు చేసిన వారికి వారి లాభాల కోసం మేము ఎర్రచందనం మలాబార్ చెట్లు పెంపకం చేస్తున్నామని వచ్చిన ఆదాయంలో 50% వారికి చెల్లిస్తామని చెప్పుకొచ్చారు మరి మావి నెల్లి గ్రామపంచాయతీ పరిధి లో అరవింద ఫార్మ్ ల్యాండ్ లో ఎలాంటి చెట్లు లేవు కదా ఇది మోసం చేయడమే కదా తక్కువ ధరలకు రైతుల దగ్గర తీసుకొని అధిక ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారు ప్రజలను మోసం చేస్తూ వ్యాపారం చేస్తూ చెరువులు కుంటలు కబ్జా చేస్తూ ఇమామ్ పటేల్ చెరుకుంట సి ఆర్ ఆర్ ఫామ్ ల్యాండ్ యజమాన్యం తప్పు చేయడం జరిగిందని యజమాన్యంపాములెన్ డెవలప్మెంట్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఇలాంటి యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుంట లెక్క రిజిస్ట్రేషన్ ఆపాలని నాగలిగిద్ద ఎమ్మార్వో గారికి గతంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది చెరువులు కుంట కబ్ చేయిస్తున్న కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏం చేస్తుంద ప్రశ్నించారు అంటే ఫామ్ ల్యాండ్ యజమాన్యాలు ఇచ్చే ముడుపుల కోసం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పనిచేస్తున్నట్టు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందని అన్నారు ఇంత జరిగినా ఎందుకు ఇరిగేషన్ అధికారులు నిదుర మత్తుల్లో ఉన్నారో అర్థం కావడంలేదని అన్నారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించే వల్లూరు సిఆర్ఆర్ ముక్తాపూర్ మన ఊరు అరవింద ఫార్మ్ ల్యాండ్ పేరుతో కుంటలు చెరువులు కఠిన చర్యలు తీసుకోవాలని వీటిపై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కూడా స్పందించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సిపిఎం కార్యదర్శి ఎన్ రమేష్ నాగలిగిద్ద మండలం సిపిఎం నాయకులు గణపతి శీను రాము శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## ఉద్యోగుల పెన్షన్ భిక్ష కాదు.. హక్కు : జేపీసీ అధ్యక్షుడు రాజశేఖర్



సత్యమేవ జయతే – ఆసిఫాబాద్ఆసిఫాబాద్ : ఉద్యోగులకు పెన్షన్ భిక్ష కాదని అది వారి హక్కు అని ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ జిల్లా అధ్యక్షుడు లింగాల రాజశేఖర్ అన్నారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం అందజేశారు.ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ పదవి విరమణాంతరం పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కు, అది ప్రభుత్వ దయాధర్మమో, భిక్షనో కాదని భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంక్ విధానాలను అమలు చేస్తూ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. దేశంలో పశ్చిమ బెంగాల్, త్రిపురలో పాత పెన్షన్ విధానమే కొనసాగుతుందని గుర్తు చేశారు.

రాష్ట్రంలో లక్షా నలభై వేల మంది సీపీయస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు , వారి కుటుంబాలు సామాజిక భద్రత పట్ల ఆందోళన చెందుతూ ప్రశాంతతలేని జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాకు జిల్లా వైద్యాధికారి సీతారాం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శాంతి కుమారి, ఉమర్ హుస్సేన్, ఉషన్న, హేమంత్ షిండే, ఊశన్న, ఏటుకూరి శ్రీనివాసరావు, తుకారం, సదాశివ్, ఖమర్ హుస్సేన్, శ్రీపాద, వలి ఖాన్, భాగ్యలక్ష్మి కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కిత్స పొందుతూ గిరిజన యువకుడు మృతి.. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని ఆసుపత్రి ఎదుట ఆందోళన



సత్యమేవ జయతే – ఆసిఫాబాద్ఆసిఫాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సర్కార్ దవాఖానాలో జ్వరంతో ఓ గిరిజన యువకుడు సోమవారం మృతి చెందాడు. సకాలంలో వైద్యం అందించక పోవడం వల్లే మృతి చెందాడని ఆరోపిస్తూ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు.

ఆసిఫాబాద్ మండలం గోవింద్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుడిగుడి గ్రామానికి చెందిన ఆత్రం రాంషావ్ (25) తీవ్ర జ్వరంతో బాధపడుతూ శనివారం సాయంత్రం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. రాత్రి అతని పరిస్థితి విషమించడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడంతోనే మృతి చెందారని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

ఆస్పత్రిలో చేర్పించిన అరగంట వరకు వైద్యసిబ్బంది ఎవరు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది సకాలంలో వైద్యం అందించి ఉంటే మృతి చెందేవాడు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్ సోమవారం జిల్లా ఆసుపత్రి ఎదుట నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు.

ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వలన ఇంకా ఎంత మంది చనిపోవాలని ప్రశ్నించారు. ఇప్పటికే జిల్లా ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవని, పేరుకే పెద్ద ఆసుపత్రి .. ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవు.. కేవలం ప్రథమ చికిత్సలకే పరిమితం అవుతుందని మండిపడ్డారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.. రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేశ్ కుమార్



సత్యమేవ జయతే – పెద్దపల్లి

పెద్దపల్లి : సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేశ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయటంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట సోమవారం ఉద్యోగులు నిరసన చేపట్టారు. సీపీఎస్ రద్దు చేయాలని, ఓపీఎస్ అమలు చేయాలని నినాదించారు.అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ను రద్దు చేయాలన్నారు. ఉద్యోగుల భద్రతను దృష్టిలో పెట్టుకోని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ సుమన్, ట్రెజరర్ రాజిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ సింగ్, రెవెన్యూ, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

# పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు.. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకులు

**- సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులదే కీలక పాత్ర**

**- పట్టించుకోకపోతే ప్రభుత్వానికే నష్టం**

**- పెన్షన్ విద్రోహ దినం నేపథ్యంలో.. నల్ల దుస్తులు ధరించి ఉద్యోగ సంఘాల నిరసన**



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : మూడున్నర దశాబ్దాల పాటు ప్రజాసేవ చేసే ఉద్యోగులకు, పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో వారికందించే పెన్షన్ భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం ఆర్థిక సాయం కాదని, సాంఘీక భద్రతాచర్యగా తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచిందని గుర్తు చేశారు. ఈ తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఒకసారి చట్టసభల్లో ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే వారి పదవీ కాలం ముగిసిన అనంతరం జీవిత కాలం పెన్షన్ తీసుకుంటున్నారని, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే ప్రభుత్వోద్యోగులను కూడా వారితో సమానంగా చూసేలా ప్రభుత్వాలు పట్టించుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేది ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమేనని గుర్తు చేశారు.

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించిన సందర్భంలో కూడా ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించిన వారిలో ఉద్యోగుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. అలాంటి ఉద్యోగులను కాపాడుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. గత కొన్నేళ్ళుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో పాలకులు కనబరుస్తున్న నిర్లక్ష్యంతో ధర్నాలు చేయాల్సిన దౌర్భాగ్యం దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే పరిస్థితులు కొనసాగితే, రాష్ట్ర జెఎసి పిలుపుతో ఎలాంటి ఉద్యమాలు నిర్వహించేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల సహనం నశించి ప్రజాసేవలో వెనుకడుగేస్తే ప్రజాప్రతినిధులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

ఉద్యోగులు కోరేవి గొంతెమ్మ కోర్కెలు కావని, ఉద్యోగుల హక్కులు పరిరక్షిస్తూ, పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతుండటాన్ని కూడా పట్టించుకోకపోవటం శోచనీయమన్నారు. ప్రభుత్వోద్యోగులను అవినీతిపరులుగా చిత్రించటం సముచితం కాదని, అవినీతికి పాల్పడితే వారిని పట్టుకునేందుకు ఏసిబి విధులు నిర్వహిస్తుందని, వారిని పట్టుకుని ఎలాంటి శిక్ష విధించినా ఉద్యోగ సంఘాలు అడురావని అన్నారు. అలాగే. అటెండెన్స్ అంశంలో బయోమె టిక్. పేస్ రికగెజేషన్ పద్ధతులు అవలంభిస్తూ ఉద్యోగులను అవమానపర్చటం సముచితమేనా అని ప్రశ్నించారు.

పనిగంటలతో సంబంధం లేకుండా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నా, ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర పరిస్థితులు, జ్వరాల సీజన్లో జంకు గొంకు లేకుండా నిస్వార్థంగా సేవలందిస్తున్నా గడియారంతో పోల్చటం వారి ఉద్యోగ జీవితానికే అత్యంత అవమానకరంగా భావిస్తున్నామన్నారు. అంతకుముందు టీ ఎన్ జీవోల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్ల దుస్తులు, బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ఆవరణలో బైఠాయించారు.

ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌రావు, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెండ్యాల కేశవరెడ్డి, ఎలదాసరి లింగయ్య, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు రఘుశంకర్రెడ్డి, రవీంద్రాచారి, కరుణాకర్రెడ్డి, టీఎన్జీవోల సంఘం నాయకులు నాగుల నర్సింహాస్వామి, రాగి శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, హర్మిందర్ సింగ్, ఇరుమల్ల శారద, సబిత, రవీందర్ రెడ్డి, కిరణ్కుమార్రెడ్డి, రాజేశేభరద్వాజ్, చంద్రశేఖర్, గోవిందపతి శ్రీనివాస్, అజరుద్దీన్, రమేశ్ గౌడ్, వెలిచాల సుమంత్రావు, కరుణాకర్, లవకుమార్, బౌరి శ్రీనివాస్, రాజేశ్వరరావు, కమలాకర్, రాజేందర్రాజు, కోట రామస్వామి, శంకర్, శ్రీనివాస్, హరిప్రియ, శైలజ, శారద, టీటీయూ నాయకులు ఆదర్శంరెడ్డి, గంప చంద్రశేఖర్, ఈశ్వరయ్య, రామ్మోహన్, రోహిత్‌కుమార్‌తో పాటు 200 మంది వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో డివిజనల్ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ ప్రజావాణి పిర్యాదు

సత్యమవ జయంతే జహీరాబాద్ సెప్టెంబర్ 1 ప్రజా పాలన ప్రభుత్వం అని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని పలుమార్లు ముఖ్యమంత్రి పదే పదే ప్రసంగాలు చేసి చేప్పు తున్నప్పటికి అవేవి పట్టనట్టు కొందరు అధికారులు వేవహరిస్తున్న తీరును విసుకుచ్చేంది. సోమవారం ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణిలో జహీరాబాద్ లో డివిజనల్ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు ప్రజావాణి లో పిర్యాదు చేయడం జరిగింది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చోరువ తీసుకొని డివిజన్ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు అదుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి పెషిలో మరియు పంచాయతీరాజ్ కమీషనర్ కార్యాలయం లో పిర్యాదు చేస్తామని పిర్యాదుదారులు తెల్పడం జరిగింది. ముఖ్యమంత్రి మాటలు అగౌరవపరచకుండా అధికారులు చూసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఆఫ్ఘన్ లో భారీ భూకంపం

కాబూల్: ఆఫ్ఘనిస్తాన్ భారీ భూకంపంతో చిగురుటాకులా గడగడలాడింది. తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో తీవ్ర భూకంపంకారణంగా 800 మందికి పైగా మరణించారు. 2,500 మంది గాయపడ్డారు. పలు ఇళు ్ల ధ్వంసమయ్యాయి. ఎందరో జాడ తెలియకుండాపోయింది. శిథిలల నుంచి జనం పరుగులు పెట్టారు. ఆదివారం రాత్రి సంభవించిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0గా నమోదయింది. భూకంపం ముఖ్యంగా నంగాహార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి దగ్గరలోని కునార్ ప్రావిన్స్‌లోని పట్టణాలను దెబ్బతీసింది. భారీ నష్టం సంభవించింది. ఆదివారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో సంభవించిన భూకంపం నంగర్ హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్యదిశలో 27 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని అమెరికా జియోలాజికల్ సర్వే సంస్థ తెలిపింది.

8 కిలామీటర్ల లోతులో భూకంపం మొదట సంభవించింది. తర్వాత కూడా పలు సార్లు ప్రకంపనలు జరిగాయి. కూలిపోయిన భవనాల నుంచి గాయపడిన వారిని రక్షించి, హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రులకు చేర్చారు. భూకంపంలో 800 మందికి పైగా మరణించారని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ సోమవారం విలేకరులకు తెలిపారు. 2,500 మందికి పైగా గాయపడ్డారు కునార్ ప్రావిన్స్ లోనే ఎక్కువ ప్రాణనష్టం జరిగిందన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని భవనాలు సాధారణంగా తక్కువ ఎత్తులో కాంక్రీటు, ఇటుకలతో నిర్మించిన భవనాలు, గ్రామాల్లో మట్టి, కలపతో నిర్మించిన ఇళ్లు ఎక్కువ. కునార్ లోని నూర్గల్ జిల్లాలో ఒక గ్రామం పూర్తిగా సర్వ నాశనం అయిందని ఓ వ్యక్తి తెలిపారు.పిల్లలు, పెద్దలు అంతా శిథిలాలలో చిక్కుకు పోయారని తెలిపారు. కూలిన ఇళ్లు..తూర్పు ఆఫ్ఘనిస్తాన్ లో పర్వత శ్రేణుల్లో ఉన్న గ్రామాలు అక్కడక్కడ ఉన్నాయి. భూకంపంతో కమ్యునికేష్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. తమ కళ్ల ముందే ఇళ్లు కూలిపోవడంతో ఇళ్లలో నిద్రపోతున్న పిల్లలు చనిపోయారని, శిథిలాలకింద చిక్కుకు పోయిన జనం భయంతో కేకలు పెట్టారని బయటపడిన ఓ వ్యక్తి తెలిపారు. పెద్దఎత్తున సహాయ కార్యక్రమాలు మొదలయ్యాయి.శిథిలాల కింద చిక్కుకున్న వారందరినీ రక్షించేందుకు కృషి చేస్తున్నారు. కునార్, సంగర్హార్, రాజధాని కాబూల్ నుంచి వైద్య బృందాలు ఆ ప్రాంతానికి చేరుకుని అత్యవసర చికిత్సలు అందిస్తున్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. 2023 అక్టోబర్ 7న ఆఫ్ఘనిస్తాన్ లో 6.3 తీవ్రతతో సంభవించిన భూకంపంలో కనీసం 4,000 మంది చనిపోయినట్లు తాలిబన్ ప్రభుత్వం అంచనా వేసింది.ఆఫ్ఘనిస్తాన్‌ను భారీ భూకంపం వణికించింది. యుఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం ఆదివారం రాత్రి పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో 6.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. యుఎస్‌జిఎస్ ప్రకారం భూకంప కేంద్రం నంగర్‌హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో ఉందని.. దాని లోతు 8 కిలోమీటర్లు ఉందని తెలిపింది. భూకంపం చాలా తీవ్రంగా ఉండటంతో మరణాల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. తూర్పు ప్రావిన్స్ నంగర్‌హార్‌లో ఇప్పటివరకు 622 మంది మరణించారు. 1500 మందికి పైగా గాయపడ్డారు. అనేక ప్రాంతాలలో భారీ నష్టం కూడా సంభవించింది.భూకంపం ఎంత బలంగా ఉందంటే దాని ప్రకంపనలు భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ముఖ్యంగా ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో కూడా కనిపించాయి. దీనితో పాటు, పాకిస్తాన్‌లో కూడా భూకంపం ప్రకంపనలు సంభవించాయి. దాదాపు 20 నిమిషాల తర్వాత.. అదే ప్రావిన్స్‌లో రెండవ సారి భూకంపం సంభవించింది. దీని తీవ్రత 4.5 .. లోతు 10 కిలోమీటర్లు. ఇది ఆదివారం స్థానిక సమయం రాత్రి 11:47 గంటలకు సంభవించింది.ఆఫ్ఘనిస్తాన్‌లో 6.3 తీవ్రతతో భూకంపం అక్టోబర్ 7, 2023న, ఆఫ్ఘనిస్తాన్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. తరువాత బలమైన ప్రకంపనలు సంభవించాయి. తాలిబాన్ ప్రభుత్వం కనీసం 4,000 మంది మరణించారని అంచనా వేస్తోంది. అయితే ఐక్యరాజ్యసమితి 1,500 మంది మరణించి ఉంటారని పేర్కొంది. ఈ విపత్తుపై యూఎన్ విచారం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపింది. ప్రజలందరూ గాఢనిద్రలో ఉండగా భూకంపం రావడంతో పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగింది. భూ ప్రకంపనల ధాటికి భవనాలు కంపించటంతో జనం భయంతో వీధుల్లోకి పరుగులు పెట్టారు. ఇటీవలి కాలంలో ఆఫ్ఘనిస్తాన్‌ను తాకిన అత్యంత ప్రాణాంతకమైన ప్రకృతి వైపరీత్యం ఇది.నెలలో 5వ సారి భూకంపం గత నెలలో (ఆగష్టు) ఆఫ్ఘనిస్తాన్‌లో ఇది ఐదవ భూకంపం. ఈ దేశం భూకంపాల పరంగా చాలా సున్నితమైన ప్రాంతం. అందువల్ల ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తూనే ఉంటాయి. అంతకుముందు, ఆగస్టు 27న 5.4 తీవ్రతతో, ఆగస్టు 17న 4.9 తీవ్రతతో, ఆగస్టు 13న 10 కి.మీ లోతులో 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. అంతకుముందు, ఆగస్టు 8న, 10 కి.మీ లోతులో 4.3 తీవ్రతతో భూకంపం సంభవించింది.భూకంప తీవ్రతను ఎలా కొలుస్తారంటే భూకంపాలను రిక్టర్ స్కేల్ ఉపయోగించి కొలుస్తారు. దీనిని రిక్టర్ మాగ్నిట్యూడ్ టెస్ట్ స్కేల్ అంటారు. రిక్టర్ స్కేల్‌లో, భూకంపాలను 1 నుంచి 9 ఆధారంగా కొలుస్తారు. దీనిని దాని కేంద్రం నుంచి అంటే భూకంప కేంద్రం నుంచి కొలుస్తారు. భూకంపం సమయంలో భూమి లోపల నుంచి విడుదలయ్యే శక్తి తీవ్రతను దీని ద్వారా కొలుస్తారు.





సత్యమేవ జయతే


# అద్దె ఒప్పందం 11 నెలలు మాత్రమే ఎందుకు ఉంటుందో తెలుసా..? తప్పక తెలుసుకోండి..!



సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల.. అయితే, అందరికీ ఇది సాధ్యపడదు. అందుకే మన దగ్గర చాలా మంది అద్దె ఇళ్లను ఆశ్రయిస్తుంటారు. కానీ, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఇల్లు అద్దెకు తీసుకోవడం ఒక్కోసారి తలనొప్పిగా అనిపిస్తుంది. కానీ, ఇంటి అద్దెకు సంబంధించిన నియమ నిబంధనలతో ముందుగా అద్దెదారులు తెలుసుకోవాలి. లేకుంటే ఒక్కోసారి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే, అద్దె ఇంటికి వెళ్తున్నప్పుడు ఓనర్ అగ్రిమెంట్ పత్రాలు రాయించుకోవటం కూడా మనం చూస్తుంటాం.. అయితే, దీని వెనుక అసలు ఏంటో మీకు తెలుసా...? అలాగే, ఆ అగ్రిమెంట్ 11నెలలకు మాత్రమే ఉంటుంది..? దీని వెనుక అసలు విషయం ఏంటంటే..%చాలా మంది అద్దెదారులు ఒక విషయం గమనించి ఉండాలి. అద్దె ఒప్పందం ఎప్పుడూ 11 నెలలు మాత్రమే ఎందుకు ఉంటుంది..? ఒక అద్దెదారు ఒకే ఇంట్లో సంవత్సరాలు నివసిస్తున్నప్పటికీ, ఒప్పందం ప్రతి 11 నెలలకు ఒకసారి దాన్ని తిరిగి మారుస్తుంటారు.. కొందరు దీనిని ఇంటి యజమాని చేస్తున్న తెలివైన పనిగా భావిస్తారు. మరికొందరు ఇది కేవలం ఒక ఫార్మాలిటీ అనుకుంటారు.. అయితే, దీని వెనుక బలమైన చట్టపరమైన కారణాలు ఉన్నాయని మీకు తెలుసా..? ఇది చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఆ పూర్తి డిటెల్స్ ఇక్కడ చూద్దాం11 నెలల ఒప్పందం చట్టపరమైన దృక్పథం. ఇండియన్ రిజిస్ట్రేషన్ చట్టం 1908 లోని సెక్షన్ 17(%ఎ%) ప్రకారం అద్దె ఒప్పందం 12 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉంటే, దాని రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ చెల్లింపు తప్పనిసరి అవుతుంది. దీని ఫలితంగా ఇంటి యజమానికి అధిక ఖర్చు, చట్టపరమైన విధి విధానాలు(కొన్ని కఠినమైన) ఉంటాయి. ఈ ఇబ్బందిని నివారించడానికి ఇంటి యజమానులు కేవలం రూ. 100 లేదా రూ. 200 స్టాంప్ పేపర్‌పై 11 నెలల ఒప్పందాన్ని తయారు చేసుకుంటారు. 11 నెలల అద్దె ఒప్పందం సాధారణంగా ఒక అధికారిక పత్రం మాత్రమే. వివాదం తలెత్తినప్పుడు, అది నమోదు చేయబడనందున కోర్టులో దాని చట్టపరమైన విలువ పరిమితం. అయితే, ఇది ఇంటి యజమాని, అద్దెదారు మధ్య నిబంధనలను స్పష్టం చేస్తుంది. వివాదం సంభవించినప్పుడు ప్రారంభ సాక్ష్యంగా పనిచేస్తుంది. కిరాయి దారులు ఎదురుతిరిగినప్పుడు ఇలాంటి రెంటల్ అగ్నిమెంట్లు తప్పనిసరి అవసరం. అయితే, ప్రతి 11నెలలకు దీనిని మార్చాలి..?ఆస్తి బదిలీ చట్టం ప్రకారం ఒక వ్యక్తి ఒక ఆస్తిని ఎక్కువ కాలం ఆక్రమించినట్లయితే, ఆ ఆస్తిపై తాత్కాలిక హక్కు ఉండే అవకాశం ఉంది. ఈ ప్రమాదం నుండి రక్షించడానికి ఇంటి యజమానులు ప్రతి 11 నెలలకు ఒక కొత్త ఒప్పందాన్ని తయారు చేస్తారు.అద్దె అద్దె చట్టం ప్రకారం, ఇంటి యజమానులు ఇష్టానుసారంగా అద్దెను పెంచలేరు. అద్దెదారులకు ఆస్తిపై శాశ్వత హక్కు లభించదు. అయితే, ఒప్పందం నమోదు చేయబడితే, అది రెండు పార్టీలకు బలమైన చట్టపరమైన రక్షణను అందిస్తుంది.

# వ్యాపారం

## చిన్న వ్యాపారులకు కేంద్రం గుడ్‌న్యూస్.. ఎలాంటి హామీ లేకుండా రూ.90 వేల వరకు రుణం




వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారమ్‌ను పూరించాలి. మీ ఆధార్ నంబర్‌ను మీ మొబైల్ నంబర్‌తో లింక్ చేయాలి. దరఖాస్తు చేసేటప్పుడు %వ-ఖజ% ధృవీకరణ ఉంటుంది. మీ మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో లింక్ చేయాలి. అలాగే, రుణగ్రహీతలు పట్టణ స్థానిక సంస్థల నుండి లేఖను పొందాలి..సామాన్య ప్రజల కోసం దేశంలో మోడీ సర్కార్ ఎన్నో పథకాలను తీసుకువస్తోంది. కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి స్వానిధి యోజన పథకం ఒకటి. ఈ స్కీమ్‌ను జూన్ 1, 2020న ప్రారంభించింది కేంద్రం. ఇది వీధి వ్యాపారుల కోసం చిన్న మొత్తంలో అదించే రుణ పథకం. ఈ పథకం వల్ల చిన్న వ్యాపారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

దీని ద్వారా ప్రజలు సులభంగా తమ వ్యాపారాన్ని ప్రారంభించి మెరుగైన జీవితాన్ని గడపవచ్చు. ఈ పథకం కింద లబ్ధిదారులకు గతంలో ఎటువంటి భద్రత/హామీ లేకుండా రూ.80,000 వరకు రుణం పొందవచ్చు. దీనిని ఇప్పుడు రూ.90,000కి పెంచారు. దీంతో పాటు, ప్రభుత్వం ఇప్పుడు ఈ పథకాన్ని మార్చి 31, 2030 వరకు పొడిగించింది. చిన్న వ్యాపారులు ఎలాంటి పూచికత్తు లేకుండా సులభంగా రుణం పొందవచ్చు.

మొదటి విడత: రూ.15,000 (గతంలో రూ.10,000)
రెండో విడత: రూ.25,000 (గతంలో రూ.20,000)
మూడో విడత: రూ.50,000 (మార్పు లేదు)

మొత్తం రూ.90,000 రుణం పొందడానికి లబ్ధిదారులు మొదటి, రెండో విడతల రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లించాలి. మొదటి విడత రూ.15,000 తిరిగి చెల్లించిన తర్వాత రెండో విడత రూ.25,000 అందుబాటులోకి వస్తుంది. అలాగే, రెండో విడత చెల్లించిన తర్వాత మూడో విడత రూ.50,000 అందుబాటులోకి వస్తుంది. ఇలా చిన్నపాటి వ్యాపారం ప్రారంభించేందుకు రుణం పొందవచ్చు. రుణం సరిగ్గా చెల్లిస్తే మళ్లీ పొందేందుకు అవకాశం ఉంటుందని గుర్తించుకోండి. రుణాన్ని వాయిదాల వారీగా చెల్లించాల్సి ఉంటుంది. అంటే, రుణాన్ని 12 నెలల్లోపు తిరిగి చెల్లించాలి. పథకం కింద రుణం పొందడానికి వ్యాపారులు ఆధార్ కార్డును ఉపయోగించి ప్రభుత్వ బ్యాంకులకు దరఖాస్తు చేసుకోవచ్చు. దీని తర్వాత, మీ లోన్ మొత్తం నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు.మీరు ప్రధాన్ మంత్రి స్వానిధి యోజన వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారమ్‌ను పూరించాలి. మీ ఆధార్ నంబర్‌ను మీ మొబైల్ నంబర్‌తో లింక్ చేయాలి. దరఖాస్తు చేసేటప్పుడు %వ-ఖజ% ధృవీకరణ ఉంటుంది. మీ మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో లింక్ చేయాలి. అలాగే, రుణగ్రహీతలు పట్టణ స్థానిక సంస్థల నుండి లేఖను పొందాలి. ఈ పథకం కింద కేవలం నాలుగు కేటగిరీల వ్యాపారులు మాత్రమే రుణానికి అర్హులు. ప్రధాన్ మంత్రి స్వానిధి యోజన పథకం కింద రుణం పొందాలనుకునే వారు ఆన్‌లైన్‌లో లేదా కామన్ సర్వీస్ సెంటర్ ( ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కో-ఆపరేటివ్ బ్యాంకులకు వడ్డీ రేట్లు ప్రస్తుత ధరల ప్రకారం ఉంటాయి.

# ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు.. భారీ ప్రపంచ రికార్డ్‌తో వణికించేశాడుగా.. వీడు మాములోడు కాదు భయ్యా



వన్డే క్రికెట్‌లో ఒక బౌలర్ 10 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయగలడు. మరి ఇలాంటి పరిస్థితిలో ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీయడమంటే భారీ ప్రపంచ రికార్డ్ కంటే ఎక్కువ. ఇలాంటి అద్భుతం క్రికెట్ చరిత్రలో ఓసారి చోటు చేసుకుంది.వన్డే క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు తీయడం దాదాపు అసాధ్యం. వన్డే క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో గరిష్టంగా 50 ఓవర్లు ఉంటాయి. వన్డే క్రికెట్‌లో ఒక బౌలర్ 10 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయగలడు. ఇటువంటి పరిస్థితిలో, వన్డే క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీయడం ప్రపంచంలో అతిపెద్ద అద్భుతం అనడంలో ఎటువంటి సందేహం లేదు.నేపాల్‌కు చెందిన ఎడమచేతి వాటం మీడియం ఫాస్ట్ బౌలర్ మెహబూబ్ ఆలం వన్డే క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు పడగొట్టాడు. మెహబూబ్ ఆలం చేసిన ఈ అతిపెద్ద ప్రపంచ రికార్డు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు అయింది. 2008 మే 25న ఐసీసీ వరల్డ్ క్రికెట్ లీగ్ డివిజన్ 5 టోర్నమెంట్‌లో మొజాంబిక్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో మెహబూబ్ ఆలం కేవలం 7.5 ఓవర్లలో 12 పరుగులు ఇచ్చి మొత్తం 10 వికెట్లు పడగొట్టాడు. ఇది వన్డే క్రికెట్ చరిత్రలో అత్యంత అద్భుతమైన ప్రపంచ రికార్డు.

తన ప్రాణాంతక బౌలింగ్‌తో, మెహబూబ్ ఆలం మొజాంబిక్ జట్టును 14.5 ఓవర్లలో కేవలం 19 పరుగులకే ఆలౌట్ చేశాడు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో ఏ బౌలర్ చేసిన అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన ఇదే. అత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఈ మ్యాచ్ %×జజ% నిర్వహించిన %×జజ% వరల్డ్ క్రికెట్ లీగ్ డివిజన్ 5 టోర్నమెంట్ కింద జరిగింది. వన్డేల్లో మెహబూబ్ ఆలం లాంటి ఘనత ప్రపంచంలో ఏ బౌలర్ కూడా చేయలేకపోయాడు.ఇఈ వన్డే మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ జట్టు 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 238 పరుగులు చేసి మొజాంబిక్ ముందు 239 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మొజాంబిక్ జట్టు 14.5 ఓవర్లలో 19 పరుగులకే ఆలౌట్ అయింది. మెహబూబ్ ఆలం తన బౌలింగ్ స్పెల్‌లో 7.5 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఇందులో అతను 1 ఓవర్ మెయిడెన్ బౌలింగ్ చేసి 12 పరుగులు ఇచ్చి 10 వికెట్లు కూడా పడగొట్టాడు. ఈ వన్డే మ్యాచ్‌లో నేపాల్ 219 పరుగుల తేడాతో విజయం సాధించింది. అద్భుతమైన ప్రదర్శనకు మెహబూబ్ ఆలం 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. మెహబూబ్ ఆలం నేపాల్ మాజీ బౌలర్. మెహబూబ్ ఆలం ఎడమచేతి వాటం బ్యాటర్ ఎడమచేతి మీడియం ఫాస్ట్ బౌలర్. మెహబూబ్ ఆలం వయసు ఇప్పుడు 44 సంవత్సరాలు.

# క్రీడలు

## ఫిట్‌నెస్ పరీక్షలో ఫెయిల్.. కట్‌చేస్తే.. స్క్వాడ్ నుంచి డేంజరస్ ప్లేయర్ ఔట్



దులీప్ ట్రోఫీ సెమీఫైనల్స్ కోసం సౌత్ జోన్ జట్టును ప్రకటించారు. అయితే, విజయ్ కుమార్ ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమైన తర్వాత జట్టు నుంచి తొలగించారు. వైశాఖ్, సాయి కిషోర్ లేకపోవడం సౌత్ జోన్ జట్టుకు భారీ దెబ్బ తగిలింది. సెమీ-ఫైనల్ రౌండ్ సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభమవుతుంది. ఈ రౌండ్‌కు నాలుగు జట్లు అర్హత సాధించాయి. మొదటి సెమీ-ఫైనల్‌లో, శార్దూల్ ఠాకూర్ జట్టు రజత్ పాటిదార్ జట్టుతో తలపడనుండగా, రెండవ సెమీ-ఫైనల్‌లో, నార్త్ జోన్ జట్టు సౌత్ జోన్ జట్టుతో తలపడుతుంది. ఇప్పుడు ఈ రౌండ్‌కు సౌత్ జోన్ జట్టును కూడా ప్రకటించారు. కానీ, వైశాఖ్ విజయ్ కుమార్‌ను ఈ జట్టు నుంచి తొలగించారు. నివేదికల ప్రకారం, ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమైనందున వైశాఖ్‌ను జట్టు నుంచి తొలగించారు.టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన ఒక నివేదిక ప్రకారం, దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లు ఆడే ముందు అందరు ఆటగాళ్లు ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలి. ఈ ఫిట్‌నెస్ పరీక్షలో యో-యో టెస్ట్, బ్రోంకో టెస్ట్ ఉన్నాయి. ఇవి తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలి. అయితే, వైశాక్ ఏ పరీక్షలో విఫలమయ్యాడో తెలియదు. కానీ జట్టు నుంచి అతనిని తొలగించడం సౌత్ జోన్ జట్టుకు దెబ్బగా మారింది. వైశాక్ దేశవాళీ క్రికెట్‌లో బాగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు 26 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 103 వికెట్లు పడగొట్టాడు.

సౌత్ జోన్ జట్టుకు కేరళకు చెందిన మహ్మద్ అజారుద్దీన్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గతంలో ఈ బాధ్యత తిలక్ వర్మకు ఇచ్చింది. కానీ, తిలక్ ఆసియా కప్ జట్టులో ఉన్నందున, ఇప్పుడు ఈ బాధ్యత అజారుద్దీన్‌కు ఇచ్చారు. నారాయణ్ జగదీశన్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. వైశాఖ్ మాత్రమే కాదు, తమిళనాడు స్పిన్నర్ సాయి కిషోర్ కూడా గాయం కారణంగా సెమీఫైనల్స్‌కు దూరమయ్యాడు. తిలక్ వర్మ స్థానంలో షేక్ రషీద్‌కు, సాయి కిషోర్ స్థానంలో అంకిత్ శర్మకు జట్టులో స్థానం కల్పించారు.

ఎడిటోరియల్

# కో-లివింగ్‌తో సంస్కృతికి చేటు

శ్రీరాముడు రావణబ్రహ్మను సంహరించిన తదనంతరం సీతాదేవి పాతివ్రత్యం నిరూపణకోసం అగ్నిప్రవేశం చేసినట్లు, దీంతో కణకణమండే అగ్నికీలలు ఆరిపోయినట్లు త్రేతాయుగం నాటి పురాణగాథ. ఇది పుక్కిటి పురాణం కాదు. సీతను రావణుడు అపహరించినట్లు, 11 నెలలపాటు రావణుని చెరసాలలో సీత ఉన్నట్లు, అనంతరం రాముడు వారధి నిర్మించి లంకకు చేరినట్లు, రామ-రావణ యుద్ధం జరిగినట్లు చారిత్రక ఆధారాలు లభ్యమయ్యాయి. మరో కథలో జమదగ్ని యాగం చేయ సంకల్పించి తన సతీమణి రేణుకాదేవికి సరోవరమునుంచి నీరుతేవాల్సిందిగా చెప్పడంతో ఆమె కడువ పట్టుకుని నదీతీరానికి చేరింది. అక్కడ చిత్రరథుడు తన భార్యతో జలకాలాడడాన్ని ముచ్చటగా చూస్తూ కొంత సేపు అక్కడే నిలుచుండిపోయింది.

ఆ తర్వాత ఆమె తేరుకుని ఆలస్యం అయిందని భయపడుతూనే ఆశ్రమానికి చేరుకుంటుంది. రేణుక ఆలస్యానికి కారణమేమిటీ? అని జమదగ్ని తన దూరదృష్టితో చూసి ఆగ్రహించి, మానసిక వ్యభిచారం చేసిన మీ తల్లికి మరణశిక్ష విధించాలని తన ఐదుగురు కుమారులను ఆదేశిస్తాడు. అందుకు నలుగురు కుమారులు బెదిరిపోగా, ఐదవ కుమారుడైన పరశురాముడు తన ఖడ్గంతో తల్లి తలను మొండెనుంచి వేరుచేశాడు. అందుకు సంతసించిన జమదగ్ని తన కుమారుడు పరశు రామున్ని ఏదైనా కోర్కె కోరుకోవాలని అడగ్గా, హత్యగావింపబడ్డ తన తల్లిని బతికించాల్సిందిగా కోరినట్లు పురాణ గాథ. త్రేతాయుగంలో శ్రీరాముని చరితను, ద్వాపర యుగంలో కౌరవసభలో ద్రౌపది వస్త్రాపహరణం జరగకుండా శ్రీకృష్ణుడు కాపాడినట్లు, ధర్మంకోసం పాండవుల పక్షాన నిలబడినట్లు పురాణ గాథల్లో ఉంది.కలియుగం ఉన్నంత వరకూ వీటిని ప్రజలు ఆదర్శంగా తీసుకుంటారు. ఇప్పటికీ కోర్టుల్లో భగవద్గీతపైనే ప్రమాణం చేయించడం జరుగుతుంటుంది.ఇంతగొప్ప చరిత్ర కలిగిన భారతదేశంలోకి పాశ్చాత్య విషసంస్కృతి చొరబడడం దేశప్రజలను కలవరపరుస్తున్నది. గంజాయి, డ్రగ్స్, పబ్బుల సంస్కృతి వచ్చిపడింది. మరోవైపు అత్యాచారాలు మరింత ఆందోళన కలిగిస్తుండగా కొత్తగా కో లివింగ్ స్పేస్ పేరిట వసతి గృహాలు ఆరంభమయ్యాయి. పెళ్ళి కావడానికి ముందే మహిళలు, పురుషులు కలిసి ఉండడానికే కో లివింగ్ స్పేస్ వసతి గృహాలు ఏర్పడుతున్నాయి.


# ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాలి!

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం త్వరలోనే ఈ భూగోళంపై అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారనుంది. అందువల్ల వ్యక్తిగత, సమిష్టి స్వేచ్ఛల పరిరక్షణకు, పెంపునకు సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలను నిర్దేశించాల్సిన ప్రత్యేక బాధ్యతను ఈ 75 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తీసుకు వచ్చాయి. భారత త్రివర్ణ పతాకం సమున్నతంగా రెపరెపలాడుతుండగా ప్రతి ఒక్క భారతీయుడు గర్వంగా అభివాదం చేస్తుంటే, ఆ పతాకంలోని మువ్వన్నెలు సమ్మిళితమైన సంస్కృతిని మనకు గుర్తు చేయాలి. ఈ సంస్కృతే ప్రపంచంలోని విశిష్టమైన, అతి గొప్ప ప్రజాస్వామ్యాన్ని మనకు అందించింది. ఈ చారిత్రక సందర్భంగా, నిరంకుశపూరితమైన అహంకారం మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించేందుకు అనుమతించబోమని లేదా విద్వేషాలను రెచ్చగొట్టి భారతీయుల సమైక్యతను దెబ్బ తీసేందుకు అనుమతించ బోమని మనం తీర్మానించుకోవాలి. జాతీయ పతాకానికి మనం ఘనంగా సమర్పించగలిగిన వందనం ఇదే. ఉక్కిరిబిక్కిరి చేసిన వలస పాలన నుండి బయటపడి విస్తృతమైన బ్రిటీష్ పాలిత భూభాగాలు, సంస్థానాల నుండి ఒక దేశంగా భారత్ ఆవిర్భవించింది. ఈ ఐక్యత ఏదో రాత్రికి రాత్రే హఠాత్తుగా సాకారమై పోలేదు. మహాత్మా గాంధీ రగిల్చిన స్ఫూర్తితో, విదేశీ పాలనను అంతమొందించాలని భావించే భారతీయులందరినీ సమైక్య పరిచిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేతృత్వంలో ఇది సాకారమైంది. బహుళ భాషలు, మతాలు, కులాలు, సామాజిక హోదాలతో నిమిత్తం లేకుండా, స్త్రీ పురుష భేదం లేకుండా భారతీయులందరినీ ఈ ఉద్యమం ఏకం చేసింది. ఆ సమైక్యత భారత దేశానికి చాలా అమూల్యమైనది. భారతీయ గుర్తింపును చిన్నాభిన్నం చేసే మతోన్మాద విచ్ఛిన్నకర, భాషాపరమైన దురభిమానంతో కూడిన, నిర్లక్ష్య పూరితమైన కులతత్వ, లింగ వివక్షతతో కూడిన ప్రచారాల ద్వారా ఈ సమైక్యతను చెదిరిపోనివ్వరాదు. భారతీయులపైకి భారతీయులనే పురిగొల్పడం ద్వారా అటువంటి ఎత్తుగడలు తాత్కాలికమైన రాజకీయ ప్రయోజనాలను కలిగించవచ్చు. కానీ, మహత్తర దేశంగా ప్రగతి వైపు సాగే భారతదేశపు పంథాను బీటలు వారుస్తాయి. లేదా అడ్డంకులను సృష్టిస్తాయి.వలస పాలన మన సంపదలను దోచేసింది. స్వాతంత్ర్యం లభించిన తర్వాత పేద వర్ధమాన దేశంగా మనం జీవితాన్ని ఆరంభించాం. ఆ స్థాయి నుండి నేడు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు కీలకమైన, ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఆవిర్భవించే స్థాయికి ఎదిగాం. 1991లో ప్రారంభించిన ఆర్థిక ఉదారవాద విధానాలు మన ఆర్థికాభివృద్ధిపై నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని చూపాయి. అదే సమయంలో, దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక అసమాతల అంతరాన్ని తగ్గించడమనేది ప్రభుత్వ విధాన ప్రధాన సూత్రంగా మారింది. అందరినీ కలుపుకుని పోయేలా సమ్మిళిత ఆర్థిక వృద్ధి పంథాను మనం కొనసాగిస్తున్నందున, ఆదాయ అంతరాలను మరింత విస్తరిస్తూ, సంక్షేమ ప్రయోజనాలను కేవలం ఎంపిక చేసిన కొద్దిమంది వ్యాపారవేత్తలు మాత్రమే అనుభవించడానికి మనం అనుమతించరాదు. పాధి కల్పించలేని అభివృద్ధి ఏ ఆర్థిక వ్యవస్థకూ సురక్షితమైనది కాదు. నిరుద్యోగం మన మానవ వనరులను గరిష్టంగా ఉపయోగించడానికి అనుమతించకపోవడమే కాకుండా సామాజిక అసమ్మతి, విభజన రాజకీయాలు పాదుకొనడానికి కూడా వెసులుబాటు కల్పిస్తుంది. రాబోయే పాతికేళ్ళ స్వతంత్ర భారతం వైపుగా మనం పయనిస్తున్నందున, విద్య, నైపుణ్యాలు, అనువైన ఉపాధి, యువ పారిశ్రామికవేత్తలకు, ఆవిష్కర్తలకు తోడ్పాటునందించడం ద్వారా యువతరాన్ని గరిష్టంగా ఉపయోగించుకోవడం మన లక్ష్యంగా వుండాలి. ఇందుకు విద్య, ఉపాధి కోసం దేశవ్యాప్తంగా సులభంగా రాకపోకలు అవసరం. మతోన్మాద, భాషాపరమైన అడ్డంకులు అటువంటి రాకపోకలను ఆటంకంగా తయారవుతాయి. అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. ఈ ప్రమాదాన్ని భారతీయ పారిశ్రామికవేత్తలు కచ్చితంగా గుర్తించాలి. జాతీయ ఐక్యత కోసం తమ గళమెత్తాలి. విచ్ఛిన్నకర, విభజన రాజకీయాలు ఆర్థిక వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నపుడు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ ఊరుకోరాదు. స్వాతంత్ర్యం తొలినాళ్ళ నుండి సైన్స్‌లో నైపుణ్యాలను పురోగతికి బాటగా భారత్ అనుసరించింది. జాతీయ శాస్త్రీయ విధానం ముందుచూపుతో సాగుతోంది. శాస్త్రీయ విజ్ఞాన నైపుణ్యాల అభ్యాసానికి, పరిశోధనకు గొప్ప సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. భారతదేశంలోని వివిధ సాంకేతిక సంస్థలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అవార్డులు గెలుచుకున్నాయి. ఈ సంస్థల్లో చదివిన అనేకమంది విద్యార్థులు అంతర్జాతీయ పేరు ప్రతిష్టలు సాధించారు. మన రోదసి, సముద్రాల అధ్యయన శాస్త్రం, అణు కార్యక్రమాలు ఇవన్నీ కూడా మనల్ని ఎంపిక చేసిన దేశాల జాబితాలో నిలిపాయి. ఈ దేశాల శాస్త్రీయ పరాక్రమాలు, సాంకేతిక నైపుణ్యాలను యావత్ ప్రపంచం గుర్తించి, గౌరవించింది. విద్యాపరమైన సమగ్రతను పణంగా పెట్టి సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసే నాయకత్వం వల్ల మన శాస్త్రీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అణగదొక్కబడితే అది చాలా దురదృష్టకరం. ప్రాచీన కాలం నుండి భారత్ గర్వించదగిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను కలిగి వుంది. కానీ, మన శాస్త్రీయ సమాజానికి అప్రతిష్టను తీసుకువచ్చే కుహనా సైన్స్‌కు ఒక ముసుగుగా లేదా సాకుగా మారరాదు. ప్రపంచ దేశాల సమూహంలో, సూత్రబద్ధమైన వైఖరులు అనుసరించినందుకు, వలస పాలనను వ్యతిరేకించినందుకు, రెండు అధికార గ్రూపులు ప్రపంచ ఆధిపత్యాన్ని కోరుకుంటున్న వేళ మానవ హక్కులను సమర్థిస్తూ, శాంతి ప్రయోజనాలను పెంపొందిస్తూ అలీనోద్యమానికి నాయకత్వం వహించినందుకు భారతదేశం అపరిమితమైన గౌరవాన్ని పొందింది. మన పొరుగు దేశాలతో మన సంబంధాలు చాలా వరకు సామరస్యంగా వుంటాయి. కొన్ని దేశాలతో ఘర్షణలు వున్నప్పటికీ, శాంతియుత సహజీవనానికి వెసులుబాటు కల్పించేలా అవగాహనా వారధులను నిర్మించడానికి మనం ప్రయత్నించాం. ప్రపంచ దేశాల్లో సరికొత్తగా తలెత్తే ఘర్షణలు, కొత్తగా రూపొందే పొత్తులు వున్నప్పటికీ ఈ వైఖరులనే మనం కొనసాగించాల్సిన అవసరం వుంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో మరీ ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లో విశ్వసనీయ, గౌరవనీయ, మిత్ర దేశంగా మనం పరిగణించడం చాలా కీలకం. వ్యక్తిగత వైఖరులపై ఆధారపడి మన విదేశాంగ విధానం నడవడానికి మనం అవకాశమివ్వరాదు. సమర్థులైన దౌత్యవేత్తల మద్దతుతో, తెలివైన నాయకత్వం ద్వారా స్పష్టమైన చొరవలను అనుసరించాల్సి వుంది.

యువత ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలను పెంపొందించడంపై భారత్ తప్పనిసరిగా దృష్టి కేంద్రీకరించాలి. పోషకాహార లోపంతో సరైన ఎదుగుదల లేకపోవడం, రక్తహీనత వంటి సమస్యలు పునరుత్పాదక వయస్సులో వున్న మన పిల్లలు, మహిళల్లో ఎక్కువ శాతాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఇటీవల చేపట్టిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5) మనకు గుర్తుచేస్తోంది. ఇతర రంగాల్లో ముఖ్యంగా నీరు, పారిశుధ్య రంగాల్లో పోషకాహారానికి ప్రాధాన్యమిచ్చే విధానాలను మనం ముందుకు తీసుకెళ్ళినప్పటికీ నిర్దిష్టంగా పోషకాహార కార్యక్రమాలు చేపట్టేందుకు మనం హామీ కల్పించాల్సిన అవసరం వుంది.మన ఆరోగ్య వ్యవస్థలో వున్న అనేక రకాల బలహీనతలను కోవిడ్ వెల్లడించింది. వ్యాధి పట్ల అప్రమత్తత, నిఘా దగ్గర నుండి ఆరోగ్య సంరక్షణ నిబంధనల వరకు ఆరోగ్య సేవల సామర్థ్యాలను మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం వుంది. వివిధ రాష్ట్రాల ఆరోగ్య వ్యవస్థల పని తీరు, సామర్థ్యాల్లో అనేక తేడాలు వున్నాయి. ఆరోగ్య రంగంలో రాష్ట్రాలు మరింతగా పెట్టుబడులు పెట్టడం తప్పనిసరి. ఆరోగ్య ప్రామాణికాల్లో వెనుకబడిన రాష్ట్రాలకు మరింత తోడ్పాటు అందించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కూడా పెట్టుబడులు పెట్టడం ముఖ్యం. అందరికీ అవసరమైన ఆరోగ్య సేవలను అందిస్తూ, తగిన ఆర్థిక రక్షణ కల్పించడం సార్వజనీన ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా వుండాలి. దేశవ్యాప్తంగా దీన్ని ఏకరీతిన మనం సాధించాల్సి వుంది. %కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆనందాన్ని, అలాగే దేశ విభజన వల్ల ఎదురైన బాధాకరమైన విషాదాలను రెండింటినీ పద్నాలుగేళ్ళ బాలుడిగా నేను అనుభవించాను. ఇలాంటి అసమ్మతి, విద్వేషం మరోసారి అనుభవంలోకి రాకుండా ఒక దేశంగా భారత్ బలంగా ఎదగాలని నేను ఆశించాను. ఈనాడు, భారత్ ఏదైతే సాధించిందో అందుకు గర్వంగా వుంది. ఈ మహత్తర దేశ భవితవ్యం గురించి కూడా చాలా ఆశాభావంతో వున్నాను. అయితే, సామాజిక సామరస్యతను కలుషితం చేసేలా, ప్రజలను విభజించేలా వేర్పాటువాద నినాదాలు, మతోన్మాద స్పర్ధలు తలెత్తడం గురించి కూడా నేను ఆందోళన చెందుతున్నాను. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలను పరిరక్షించాల్సిన సంస్థలను బలహీనపరచడం, సుపరిపాలన నిబంధనలను బలపరిచే సంస్థలను తుంగలో తొక్కడం, ధనబలం, కో ఆప్టెడ్ ప్రభుత్వ సంస్థల దాడి నుండి ఎన్నికల రాజకీయాలను సంరక్షించాల్సిన సంస్థలనూ బలహీనపరుస్తున్నారు.

# డాలర్ పైపైకి...

భారత బడా బూర్జువా వర్గం, దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదంతో రాజీపడి దేశ సహజ వనరులను కట్టబెట్టటమే కాక, దేశ కరెన్సీ అయిన రూపాయి విలువను కూడా అమెరికా సామ్రాజ్యవాదుల దయకు వదిలి వేశా రు. దాని ఫలితమే రూపాయి విలువ పతనమై నేడు డాలర్‌కి 85.7 రూపాయిలుగా ఉంది. ఇది అమెరికా డాలర్ ఆధిపత్యానికి నిదర్శనం. అధికార మార్పిడి జరిగిన తర్వాత 1947లో ఒక డాలర్‌తో రూపాయి మారకం విలువ 3.50 రూపాయల ఉంది.1948 నుండి 1980 వరకు కొంచెం అటుఇటుగా ఉంది. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత రూపాయి విలువ పతనం ఎక్కువగా జరిగింది.అధికార మార్పిడి దగ్గర నుంచి 2022 వరకు రూపాయి విలువ 79 సార్లు పడిపోయింది. నేడు రూపాయి విలువ పతనం తారస్థాయికి చేరింది. సామ్రాజ్యవాదం ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదంపై ఎక్కువగా ఆధారపడటం, నూతన ఆర్థిక విధానాల అమలు, ఎగుమతి, దిగుమతుల్లో ఉన్న వ్యత్యాసం, పెద్ద నోట్ల రద్దు, కరోనా సంక్షోభం, ఉక్రెయిన్ -రష్యా యుద్ధం, తాజాగా ముడి చమురు ఉత్పత్తిని తగ్గించాలన్న ఒపెక్ దేశాల నిర్ణయం రూపాయి విలువ పతనానికి కారణంగా ఉంది.ప్రపంచ చమురు వినియోగించే దేశాల్లో 3వ స్థానంలో ఉన్న భారత్‌కు 85% చమురు దిగుమతిగా ఉంది. చమురే కాకుండా ఫార్మా, టెక్నాలజీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు అవసరమైన ముడిసరుకులు, వంటనూనెలు, ఆహారధాన్యాలు, పప్పులు, లోహాలను భారతదేశం దిగుమతి చేసుకుంటున్నది. ఈ దిగుమతులకు చెల్లింపులు డాలర్లలోనే జరపాలి. రూపాయి విలువ తగ్గిన ప్రతిసారి దిగుమతుల కోసం చెల్లించాల్సిన మొత్తం పెరుగుతూ ఉంటుంది. రూపాయి విలువ పడిపోవటం వల్ల దిగుమతి అయ్యే అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి.ధరల పెరుగుదల భారం ప్రజలపైనే పడుతుంది. డీజిల్ ధరలు పెరిగితే, రవాణా చార్జీలు పెరిగి ఉప్పు, పప్పు, ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయి.అంతేకాకుండా ప్రయాణ ఖర్చులు, ఆటోచార్జీలు, బట్టలు, పిల్లల స్కూలు ఫీజులు, ఫోన్లు, టివిలు, ల్యాప్ టాపుల, వాహనాల ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారుతుంది. రూపాయి పతనం ఫలితంగా బడ్జెట్ లెక్కలు, అంచనాలు మారిపోతాయి. విదేశాలకు ఎగుమతి చేసే వారికి మాత్రం ఆదాయం పెరుగుతుంది. ప్రపంచ దేశాలపై ఏ దేశ పెత్తనం ఉంటుందో, ఆ దేశ కరెన్సీ ఆధిపత్యం చలాయిస్తుంది. 1947 దాకా ప్రపంచ ఆధిపత్యం బ్రిటన్ చేతుల్లో ఉంది. దాని ఫౌండ్ కరెన్సీ, ఇతర దేశాల కరెన్సీపై ఆధిపత్యం చలాయించింది. బ్రిటన్ బలహీనపడిన తర్వాత అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తూ, తన డాలర్ కరెన్సీ ఆధిపత్యాన్ని ఇతర దేశాలపై నెలకొల్పింది.డాలర్ ఆధిపత్యం: చమురును డాలర్లలో చెల్లించాలనే ఒప్పందం కుదరటానికి ముందు అమెరికా కరెన్సీ విలువ ఆ దేశం వద్దనున్న బంగారం నిల్వలతో ముడిపడి ఉంది. 1974 లో సౌదీ అరేబియా తదితర దేశాలు చమురు ఉత్పత్తిని పరిమితం చేయటంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. దీంతో అమెరికా రంగంలోకి దిగింది. సౌదీ అరేబియా డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపాలని, మిగులు ఆదాయాన్ని అమెరికా ప్రభుత్వ బాండ్లలో మదుపు చేయాలని, దానికి బదులుగా సైనిక, ఆర్థిక సహాయం అందిస్తామని ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా సౌదీ అరేబియాను తన వ్యూహంలో అమెరికా ఇరికించింది. అప్పటి నుండి చమురు ఉత్పత్తి దేశాల్లో డాలర్లలోనే చమురు విక్రయం కొనసాగింది. ముడి చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలరు ప్రాధాన్యత బాగా పెరిగింది. ముడి చమురుకు అన్ని దేశాలు డాలర్లలో చెల్లించాల్సి వచ్చింది. ఫలితంగా ప్రపంచ వాణిజ్యంలో డాలర్ ప్రాచుర్యం పొందింది.అంతర్జాతీయ మార్కెట్లో వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు డాలర్లలోనే కొనసాగటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై



అమెరికాకు ఆధిపత్యం ఏర్పడింది. డాలర్ గిరాకీ వల్ల ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దాని విలువ బాగా పెరిగింది. అందరికీ డాలర్లు అవసరం కాబట్టి, దానినే తన ఆయుధంగా వాడుకునేందుకు అమెరికాకు అవకాశం ఏర్పడింది. ఉక్రెయిన్‌తో యుద్ధం వలన రష్యా మీద ఆర్థిక ఆంక్షలు విధించటం డాలర్ ఆయుధీకరణకు నిదర్శనం. అమెరికాకు ఎదురు తిరిగే దేశాలకు డాలర్లు చిక్కకుండా చేస్తే వాటి ఎగుమతులు, దిగుమతులకు విఘాతం ఏర్పడుతుంది. పెట్టుబడులు ఆగిపోతాయి. డాలర్ మారకంలో ఆయా దేశాల కరెన్సీ విలువ పడిపోయి విదేశీ రుణాలపై అసలు, వడ్డీల చెల్లింపులు మోయలేని భారంగా మారుతుంది. ఆయా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లో భద్రపర్చటం జరుగుతుంది.అందువల్ల అమెరికా తనకు నచ్చిన దేశానికి కావాల్సినంతమేర డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు, నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంకు ఎకౌంట్లను స్తంభింపచేసి డాలర్ల కొరత సృష్టించవచ్చు. ప్రస్తుతం మూడోవంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి సమస్యలనే ఎదుర్కొంటున్నాయి. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి ఉండేలా చేయటానికి కూడా డాలర్ పెత్తనం అమెరికాకు తోడ్పడుతుంది. అమెరికాకు ఆయా దేశాలు చేసే ఎగుమతులు కుదించుకుపోతే, ఆ దేశాల దగ్గర ఉన్న డాలర్ నిల్వలు తరిగిపోతాయి. ఫలితంగా ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవి డాలర్ ప్రమేయం లేని వ్యాపారం ద్వారా పొందవచ్చు కాని ఇప్పటికే ఆ దేశాలు ఐఎంఎఫ్ లేదా ప్రపంచ బ్యాంకు దగ్గర పొందిన రుణాలు డాలర్లలోనే చెల్లించాల్సిన ఉంది.అప్పుడు డాలర్ల అవసరం ఆ దేశాలకు తప్పదు. ఆ విధంగా ఐఎంఎఫ్ అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని మద్దతుగా ఉంది. అంతర్జాతీయ వాణిజ్యం డాలర్లలోనే సాగాలనే నిబంధన లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్‌పై ఆధారపడటం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభం చేస్తుంది. అది అమెరికాకు ఇష్టం ఉండదు.బ్రిక్స్ ఏర్పాటు: వాణిజ్యంలో అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు బ్రెజిల్, రష్యా, చైనా, భారత్, దక్షిణాఫ్రికా దేశాలు బ్రిక్స్ దేశాల కూటమిగా ఏర్పడ్డాయి. ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ ఎమిరేట్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంకా 30 దేశాలు బ్రిక్స్‌లో చేరాలనే ఆలోచన చేస్తున్నాయి. ఐఎంఎఫ్‌కు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఆర్థిక వ్యవస్థ దీని ఏర్పాటు లక్ష్యం. అంతర్జాతీయ వాణిజ్యం ఆయా దేశాల కరెన్సీలలోనే జరగాలనే డిమాండ్ ను బ్రిక్స్ ముందుకు తెచ్చింది. బ్రిక్స్ దేశాల జనాభా 310 కోట్లకు పైగా ఉంది. ఇది ప్రపంచ జనాభాలో 41%, ప్రపంచ వ్యవసాయంలో 45% కలిగి ఉన్నాయి. బ్రిక్స్ దేశాలు, తమ ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకోని, సమానత్వంతో కూడిన, పరస్పర ప్రయోజనాల ఆధారంగా నిర్వహించుకుంటాయి.అంతర్జాతీయ బ్యాంకులకు దీటుగా ప్రత్యేక అభివృద్ధి బ్యాంకును నెలకొల్పేందుకు బ్రిక్స్ దేశాలు సన్నద్ధమవుతున్నాయి. వీటి ప్రయోజనాలు వీటికి ఉన్నా, అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకోగలిగితే ప్రపంచ వాణిజ్యంలో మార్పులు సంభవిస్తాయి. డాలర్ ఆధిపత్యాన్ని సహించని రష్యా, చైనాలు డాలర్‌కి ప్రత్యామ్నాయంగా ఆ దేశాల కరెన్సీలోనే చెల్లింపులు జరపాలని నిర్ణయించాయి. బ్రిక్స్ వేదికగా సమర శంఖం పూరించాయి. పెట్రోల్ విక్రయంలో డాలర్‌కు సౌదీ అరేబియా స్వస్తి చెప్పటం బ్రిక్స్‌కి బలం చేకూరుతుంది. ఇక నుంచి డాలర్లతో పాటు చైనా యువాన్, ఐరోపా సమాఖ్య (ఇయు)యూరో, జపానీస్ యెన్ ల లోను చెల్లింపులు స్వీకరిస్తామని చెప్పింది. వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు కలిసి ఉమ్మడి కరెన్సీ వెలువరించే ప్రయత్నంలో ఉన్నాయి. ఆ కరెన్సీ స్వభావం గురించి ఉమ్మడి అభిప్రాయ రావాల్సి ఉంది.డాలర్ ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వాణిజ్యం జరగాలన్న అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, అలా వ్యతిరేకిస్తున్న దేశాలను బెదిరించటానికి ట్రంప్ పూనుకున్నాడు. అమెరికాకు ఆ దేశాలు ఎగుమతి చేసే సరుకులపై 100% సుంకాన్ని విధిస్తామనే బెదిరింపులు చేస్తున్నాడు. ట్రంప్ బెదిరించగానే ప్రపంచంలో మూడవ అతిపెద్ద 'ఆర్థిక' వ్యవస్థగా చెప్పుకుంటున్న భారతదేశం డాలర్ రహిత వాణిజ్యం పట్ల ఆసక్తిలేదని ప్రకటించటం అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ లొంగుబాటును వెల్లడి చేస్తున్నది. భారత రూపాయి విలువ పతనానికి అధికార మార్పిడి జరిగిన దగ్గర నుంచి నేటి వరకు పాలక ప్రభుత్వాలు అనుసరించిన, అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాలతో, డాలర్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించకపోవటం, దేశం స్వయం సమృద్ధిని సాధించే విధానాలు అనుసరించకపోవటం, పెద్ద ఎత్తున చేసిన విదేశీ అప్పులకు డాలర్ల రూపంలో చెల్లించటమే కారణం. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించటం ద్వారానే రూపాయి పతనం ఆగుతుంది.

# ది బెస్ట్ హెరిటేజ్ సిటీ.. బుడాపెస్ట్

స్విట్జర్లాండ్ రాజధాని జ్యూరిక్ నుంచి బుడాపెస్ట్ వరకు రైలు మార్గంలో సాగిన మా ప్రయాణం.. దారిపొడవునా మంచుదుప్పటి కప్పుకొన్న యూరప్ పట్టణాలను, పల్లెలనూ దాటుకుంటూ హంగరీ రాజధానికి చేరుకుంది. ఆ వారసత్వ నగరంలో.. అడుగడుగునా అద్భుతాలే! యూరప్ మొత్తంలో అత్యంత సాంస్కృతిక వైవిధ్యం, గొప్ప చరిత్ర కలిగిన నగరం హంగరీ రాజధాని బుడాపెస్ట్. యూరప్ ఖండం నడిమధ్యన ఉన్న బుడాపెస్ట్ నిజానికి 1873లో మూడు నగరాలు (బుడా, ఓబుడా, పెస్ట్) కలిస్తే ఏర్పడింది. బుడా ఓ కొండమీద ఉంటుంది. డాన్యూబ్ నదికి ఆవల ఉన్న పెస్ట్, ఓబుడా కొంతమేర మైదాన ప్రాంతాలు. గడచిన శతాబ్దకాలంలో రెండు ప్రపంచ యుద్ధాలలో తీవ్రంగా నష్టపోయిన హంగరీ అటు నాజీయిజం నుంచి ఇటు కమ్యూనిజం మీదుగా క్యాపిటలిజం వరకూ అన్ని ఇజాలనూ చవిచూసింది. భిన్నధ్రువాల మధ్య నలిగిపోతూ కష్టనష్టాలకు లోనైంది. మేము బుడా కొండ మీదున్న హిల్టన్ హోటల్‌లో దిగాం. దాని చుట్టూ అనేక పురాతన వారసత్వ కట్టడాలు ఉన్నాయి. తొలిరోజు ఉదయాన్నే లోకల్ టూర్ కోసం క్యాబ్ బుక్ చేసుకున్నాం.





లోకల్ గైడ్‌గా కూడా ఉపయోగపడే డ్రైవర్ కావాలని ముందే చెప్పాం. మేం వెళ్లే సరికి.. నలుపురంగు టొయోటా కారుతో ఆంద్రూ సిద్ధంగా ఉన్నాడు. ముందుగా, పక్కనే ఉన్న కొన్ని ప్రదేశాలు చూశాం.

**ప్రాచీన చర్చి**

మా హోటల్‌కు అనుకుని మత్థేయస్ చర్చి ఉన్నది. క్రీ.శ 1015లో హంగరీ రాజు సెయింట్ స్టీఫెన్ దీన్ని నిర్మించాడట. అనేక యుద్ధాలు, దాడులలో ధ్వంసమైపోవడంతో, 19వ శతాబ్దం చివరన పునర్నిర్మించారు. పక్కనే ఉన్న మరో చారిత్రక కట్టడం.. ఫిషర్మెన్స్ బాస్టియన్. 1700లలో నిర్మించిన ఒక కోటలోని భాగమే ఈ నిర్మాణం. బుడాపెస్ట్‌కు వెళ్లే ప్రతి టూరిస్ట్ ఈ కట్టడాన్ని తప్పక దర్శించాలి. డాన్యూబ్ నదికి సమాంతరంగా 140 మీటర్ల ప్రాకారం ఉంది. దానికి ఉన్న కిటికీల గుండా నగరం మొత్తం దర్శనమిస్తుంది. అక్కడే చాలాసేపు గడిపి, తదుపరి మజిలీకి బయలుదేరాం.



**వేడినీటి బుగ్గలు**

హంగరీకి సముద్ర తీరం లేకపోవచ్చు. కానీ ఈ దేశానికి విలువైన నీటి సంపద ఉన్నది. దేశమంతా విస్తరించి ఉన్న 1300 వేడి నీటి బుగ్గల్లో (హాట్ స్ప్రింగ్స్) 120 వరకూ ఒక్క బుడాపెస్ట్‌లోనే ఉన్నాయి. ఈ హాట్ స్ప్రింగ్స్‌లో ఔషధ గుణాలున్న ఖనిజాలు కరిగి ఉంటాయి. అందుకే, వందల ఏళ్ల క్రితమే ఇక్కడ అనేక స్నానశాలలు వెలిశాయి. బుడాపెస్ట్‌కు వచ్చే టూరిస్టులు ఆ వెచ్చని నీటిలో సేదతీరుతారు. మా క్యాబ్ డ్రైవర్ మమ్మల్ని 1918లో నిర్మించిన గిల్లెర్ట్ థర్మల్ బాత్‌కు తీసుకువెళ్లాడు. మేం స్నానం చేయలేదు కానీ.. ఆ పరిసరాలు చూసి, ఫొటోలు తీసుకుని వచ్చేశాం.

డాన్యూబ్ నది మీద 1840లలో కట్టిన మొదటి వంతెన చెయిన్ బ్రిడ్జ్. బుడా, పెస్ట్ నగరాలను తొలిసారిగా కలిపిన వారధి ఇదే. ఈ నగరంలో ఎత్తయిన భవంతులేవీ కనపడవు. నగరంలో అత్యంత ఎత్తయిన కట్టడాలు రెండే రెండు. ఒకటి సెయింట్ స్టీఫెన్స్ బాసిలికా, మరొకటి హంగరీ పార్లమెంటు భవనం. రెండూ కూడా 96 మీటర్ల ఎత్తే ఉంటాయి. హంగరీ దేశం క్రీ.శ. 896లో ఉనికిలోకి వచ్చింది. కాబట్టే ఆ రెండు భవంతులూ 96 మీటర్లు ఉంటాయని అంటారు. మేం బుడాపెస్ట్ వెళ్లింది జనవరి నెలలో. కానీ ఈ నగరాన్ని చూడటానికి మంచి సమయం.. మే నెల నుంచి అక్టోబర్ వరకు. మిగతా నెలల్లో వాతావరణం మరీ చల్లగా ఉంటుంది. బుడాపెస్ట్ ప్రజా రవాణా వ్యవస్థ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 1866లో మొదలైన ట్రామ్ సర్వీసు నేటికీ విజయవంతంగా నడుస్తున్నది. 1896లో బుడాపెస్ట్‌లో మొదలైన మెట్రో రైలు యూరప్ ఖండంలోనే అత్యంత పురాతనమైనది. ఈ మెట్రోను యునెస్కో హెరిటేజ్ సైట్‌గా గుర్తించారు. సిటీ బస్సులకైతే కొదవే లేదు. చార్జీలూ చవకే. బుడాపెస్ట్‌లో మరో ఆకర్షణ రూయిన్ బార్లు. రెండో ప్రపంచ యుద్ధం, తర్వాతి పరిణామాల్లో బుడాపెస్ట్‌లో కొన్ని భవంతులు శిథిలం అయ్యాయి. ఆ పాడుబడ్డ భవనాలనే ప్రత్యేక థీమ్ బార్లుగా మార్చారు. ఇవి ప్రతి రాత్రీ సందర్శకులతో కిక్కిరిసిపోతాయి.

**పాదరక్షలు.. రక్తపు మరకలు**

మర్నాడు ఉదయం క్యాబ్‌లో కూర్చునేసరికి సన్నగా ముసురు మొదలైంది. మూడు అంచెల దుస్తులు ధరించినా చలి వణికిస్తూనే ఉంది. మా డ్రైవర్ చెయిన్ బ్రిడ్జి దాటి డాన్యూబ్ నది అంచున ఉన్న రోడ్డు పక్కన ఆపాడు. రెండు గొడుగులు ఇచ్చి ఇక నడవమన్నాడు. మాకేమో చలికి వేళ్లు వంకర్లు పోతున్నాయి. కొద్ది దూరం నడిచాక.. జనం గుమికూడి ఉన్నచోట ఆగమన్నాడు. అక్కడ నేల మీద చెల్లాచెదురుగా కొన్ని బూట్లు పడున్నాయి. దగ్గరికి పోయిచూస్తే కానీ నిజం బూట్లు కావని తెలియలేదు. అవి ఇనుముతో చేసిన బూట్ల బొమ్మలు. రెండో ప్రపంచ యుద్ధంలో డాన్యూబ్ నది ఒడ్డున ఊచకోతకు గురైన యూదుల స్మారకార్థం.. హంగరీకి చెందిన కాన్ తోగే అనే సినిమా దర్శకుడు గ్యులా పార్ అనే శిల్పి కలిసి సృష్టించిన 'ద షూస్ ఆన్ ద డాన్యూబ్ బ్యాంక్' అది. వందలాది యూదులను ఆ నది ఒడ్డున నిలబెట్టి నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపే ముందు.. ఆ పాదరక్షల్ని ఎవరికైనా అమ్ముకోవచ్చు అనే ఉద్దేశంతో అక్కడ వాటిని విడిపించిందట హంతక ముఠా. ఆ చీకటి రాత్రి నాజీల తూటాలకు నేలకొరిగిన యూదులను తలచుకుంటూ, ఆ బూట్లలో పుష్పాలుంచి భారమైన హృదయంతో



**అక్కడి నుంచి కదిలాం.**


అక్కడికి కూతవేటు దూరంలోనే.. హంగేరియన్ పార్లమెంటు భవనం ఠీవిగా దర్శనమిచ్చింది. 1902లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవంతి యూరప్ ఖండంలోనే అతి పెద్ద పార్లమెంటు భవనం కూడా. భవంతి ఆవరణలో 88 మంది హంగేరియన్ పాలకులు, రాజులు, మిలిటరీ కమాండర్ల విగ్రహాలు పెట్టారు. అందులో కొన్నిటి పేర్లు చదువుతూ ముందుకు సాగాం. అక్కడినుంచి నగరంలోని ప్రధాన షాపింగ్ ప్రాంతం వాసీ స్ట్రీట్‌కు తీసుకెళ్లాడు మా క్యాబ్ డ్రైవర్. అక్కడే కొంత షాపింగ్ చేసి, మధ్యాహ్న భోజనం కూడా చేశాం.

**హీరోస్ స్కేర్**

రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీ పక్షాన నిలిచిన హంగేరియన్ పాలకులు సుమారు ఆరు లక్షల యూదులను ఊచకోత కోశారని చెప్పుకొచ్చాడు మా డ్రైవర్. యుద్ధం ముగిశాక రష్యా అధీనంలోకి వెళ్లింది హంగరీ. అప్పుడు, ఇంకోరకం హత్యాకాండ మొదలైంది. స్టాలిన్ నాయకత్వంలోని రష్యా కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాలు మరోరెండు లక్షల మంది హంగేరియన్ల ఉసురు తీశాయి. సుమారు నాలుగు దశాబ్దాల కమ్యూనిస్ట్ పాలన తరువాత.. 1980లో జరిగిన తిరుగుబాటు కారణంగా క్యాపిటలిస్ట్ ప్రభుత్వం వచ్చిందని వివరించాడు. ఆరోజు కూడా ఆకాశం మేఘావృతమైంది. అప్పుడప్పుడూ చినుకులు రాలుతున్నాయి. మాటల్లోనే బుడాపెస్ట్ నడిబొడ్డున ఉన్న హీరోస్ స్క్వేర్ చేరుకున్నాం. 1896లో హంగరీ సహస్రాబ్ది సందర్భంగా ఇక్కడే ఓ స్మారక చిహ్నం నిర్మించారు. 1932లో దీనికి హీరోస్ స్క్వేర్‌గా నామకరణం చేశారు. నలుదిక్కులా అందమైన భవంతులతో, స్క్వేర్ మధ్యలో ఒక భారీ స్తూపంతో ఆకట్టుకునేలా ఉంది ప్రదేశం. బుడాపెస్ట్‌లో చివరి రోజు సాయంత్రం మిత్రులమంతా డాన్యూబ్ నది ఒడ్డున కూర్చున్నాం.

ప్రపంచంలోనే అత్యధికంగా.. పది దేశాల గుండా ప్రవహించే మహానదిలో నిర్మలంగా పారుతున్న ఆ నీటికేసి చూస్తే.. ఇజాల మత్తులో పడి మూర? పుమానవులు ఈ నదిలో ఎంత నెత్తురు పారించారో కదా అనిపించింది. మనసు చివుక్కుమంది.

# హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో తిరిగొచ్చే ఈ టూరిస్ట్ స్పాట్స్ తెలుసా !







సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. సెలవురోజు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. అందమైన పర్యాటకం.. అనురాగాల ప్రయాణం అంటూ.. నగరవాసులు విహార యాత్రలకు జై కొడుతున్నారు. ఉరుకులు..పరుగుల జీవన ప్రయాణంలో ఇల్లూ.. ఆఫీసుల మధ్య పనుల ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు.. కాసేపు ప్రకృతి ఒడిలో ఓలలాడుతున్నారు. మరీ కొత్త ప్రదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా.. కాస్త పరిచయం ఉన్న చోట్లకే టూర్లు వేసుకుంటున్నారు. హైదరాబాద్ నుంచి ఒక్కరోజులో చూడగల పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**లక్నవరం సరస్సు..** నగర పర్యాటకులను ఆకర్షించే ముఖ్యమైన వాటిల్లో లక్నవరం ఒకటి. హైదరాబాద్ నుంచి 220 కిలో మీటర్లు. ఈ ప్రదేశం చుట్టుపక్కల ఉండే ఏటూరునాగారం అభయారణ్య సందర్శకులను కనువిందు చేస్తున్నది. లేక్ క్రాసింగ్, రోప్ కోర్సులు, కయాకింగ్ వంటివి అందుబాటులో ఉంటాయి. దీనికి సమీపంలో బొగత జలపాతం కూడా కనువిందు చేసే పర్యాటక ప్రాంతం.

**శామీర్‌పేట్ లేక్..** హైదరాబాద్ శివారు ప్రాంతమైన శామీర్‌పేట్ సికింద్రాబాద్‌కు 20 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ఎన్నో విలాసవంతమైన రెస్టారెంట్లు, హోటళు ఉన్నాయి. ఇక్కడ ఉన్న జింకల పార్క్‌లో జింకలతో పాటు నెమళ్లు, అనేక రకాల పక్షులు కనిపిస్తాయి.

**డిండి..** నల్గొండ జిల్లాలో ఉంది. హైదరాబాద్ నుంచి 108 కిలోమీటర్ల దూరం. సుమారు 2:30 గంటల జర్నీ. ప్రశాంత వాతావరణానికి మారుపేరుగా ఉన్న డిండిలో సుందరమైన దృశ్యాలు అనేకం. ట్రెక్కింగ్, బ్యాక్ వాటర్ ట్రిప్స్‌తో ఎంజాయ్ చేయొచ్చు. శ్రీశైలానికి వెళ్లేదారిలో డిండిని చూసేందుకు పర్యాటకులు ప్రత్యేక ఆసక్తి చూపిస్తారు. నీటి అందాలతో సెల్ఫీలు దిగి సందడి చేస్తారు.

**కొండపోచమ్మ..** నూతనోత్తేజాన్ని నింపే అత్యుత్తమ క్యాంపింగ్ ప్రదేశంగా దీనిని చెప్పవచ్చు. హైదరాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న ఈ రిజర్వాయర్ అందాలు ప్రత్యేకం. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. అందుకే ఇక్కడ క్యాంపింగ్ చేసేందుకు అధిక శాతం పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

**అనంతగిరి..** ట్రెక్కింగ్ కోరుకునే వారికి అనంతగిరి స్వర్గధామం. వికారాబాద్‌కు కేవలం పది కిలోమీటర్లు.. హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. అనంతగిరి కొండల చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతం.. నిర్మలమైన వాతావరణం పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రాచీనమైన అనంతగిరి పద్మనాభ స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకోవచ్చు.

**కీసరపోదాం..** ఆధ్యాత్మిక ప్రాంతంగా పరిఢవిల్లుతున్న కీసర.. పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి. పక్షుల కిలకిలరావాలు.. 'హరితహారం'తో స్వాగతం పలికే చెట్లు.. సుందరీకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న చెరువులు.. నలువైపులా వీక్షించేలా కొండపై కొలువుదీరిన వ్యూ పాయింట్స్.. అచ్చు ప్రకృతి సంపదతో నిర్మించినట్టుగా అనుభూతి కలిగించే ఆర్నమెంటల్ ఫెన్సింగ్.. ఆరోగ్యాన్ని పంచే ఔషధ మొక్కల కూడళ్లు.. నలువైపులా పరుచుకున్న పచ్చదనంతో కీసర.. పర్యాటకుల డెస్టినేషన్ లిస్టులో మొదటివరుసలోకి చేరింది. సుమారు 1562 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అటవీ ప్రాంతంలో విభిన్న రకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

**రాచకొండ కోట..** నగరం నుంచి 65 కిలో మీటర్ల దూరం. ఇది 14వ శతాబ్దానికి చెందిన కోట. ట్రెక్కింగ్‌కు అనుకూలం. యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉంది. కోట పై నుంచి చూస్తే ఆకుపచ్చని ప్రాంతాల అందాలు కనువిందు చేస్తాయి. హైదరాబాద్ నుంచి 207 కిలోమీటర్ల దూరం. సుమారు 4 గంటల జర్నీ. ఉత్తర తెలంగాణ జిల్లాకు వరప్రదాయిని. గోదావరి నది మీద కట్టిన ఈ ప్రాజెక్టును చూసేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. బడా పహాడ్ దర్గా, ఖిల్లా జైలు, సిర్నాపల్లి గడీ, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, దేవల్ మసీద్, కందకూర్తి త్రివేణి సంగమం, రామడుగు జలాశయం, అలీసాగర్ తదితర పర్యాటక ప్రాంతాలన్నింటినీ వీక్షించొచ్చు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఇది. హైదరాబాద్ నుంచి 5 గంటల ప్రయాణం. సుందరమైన దృశ్యాలకు నెలవు. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం ఆనకట్టను వీక్షించొచ్చు. అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఇది ఒక్కటి. నది ఒడ్డున ఉన్న 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించొచ్చు. భ్రమరాంబదేవి , సాక్షి గణపతి దేవాలయాలున్నాయి. ప్రకృతి అందాలను వీక్షించొచ్చు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులే కాదు.. నగరానికి చేరువలో అనేక జలపాతాలున్నాయి. అందులో బొగత, నిర్మల్ జిల్లాలో కుంటాల, పొచ్చెర వంటివి ఉన్నాయి.

**నల్లమల అడవులు..**నగరం నుంచి 219 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో క్యాంపింగ్ చేయడం ఎంతో కిక్కిస్తుంది. ప్రకృతివనంలో ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. చుట్టూ ప్రకృతి అందాలతో నిండిన ఈ ప్రాంతంలో పర్యాటకుల సాహసాలను, ఉత్కంఠభరితమైన కార్యకలాపాలను ఆస్వాదించొచ్చు. సాహస భరిత అనుభూతిని పొందేందుకు సరైన డెస్టినేషన్ ఇది. పర్వతారోహణ, శివాలయం, కంబం సరస్సు అందుబాటులో ఉండే ప్రాంతాలు.

**సిటీ చుట్టూ థీమ్‌లు..** ఓఆర్ఆర్ నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో పదికి పైగా ఉన్న థీమ్ పార్కులు పర్యాటకులకు ఎంతగానో చేరువయ్యాయి. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా రావిర్యాలలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.13 వద్ద అందుబాటులో ఉంటే వండర్ లా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని ఎస్కేప్ అడ్వెంచర్ వాటర్ థీమ్ పార్కు, శంకర్‌పల్లిలోని వైల్డ్ వాటర్ అమ్యూజ్‌మెంట్, వికారాబాద్ సమీపంలో ఉండే డ్రీమ్ వ్యాలీ వాటర్ పార్కులు, వికారాబాద్, భువనగిరి గుట్టల సమీపంలో ఉండే ట్రెక్కింగ్ స్పాట్లకు ప్రైవేటు టూర్ ఆపరేటర్లతోపాటు తెలంగాణ టూరిజం శాఖ కూడా టూర్లను ఆపరేట్ చేస్తున్నది. వీటికి సిటీ నుంచి గంటన్నర వ్యవధిలోనే చేరుకునే వీలు ఉండగా.. ఒకప్పుడు సిటీ దాటి వెళ్లేవారు కూడా ఈ ప్రాంతాలను ఒక్కసారైన సందర్శించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**బ్బురపరిచే పార్కులు..** హైదరాబాద్ శివారులోనే ఉన్న కండ్లకోయ ఆక్సిజన్ పార్కును అడవిలాంటి ఉద్యాన వనం అనవచ్చు. అటవీశాఖ 75 ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ పార్కులో 50 వేల పైచిలుకు చెట్లున్నాయి. పెద్దల కోసం యోగా హాల్, వాక్‌వేలు ఉన్నాయి. పిల్లలకు ఆట స్థలాలున్నాయి. ట్రీహౌస్, పక్షులు సీతాకోకచిలుకల పార్కులు ఉన్నాయి. కుటుంబమంతా కలిసి పిక్నిక్ వెళ్లడానికి చక్కని చోటు ఇది. అలాగే కొత్తగూడలో 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ గార్డెన్స్ ఆహ్లాదాన్ని పంచుతున్నది.

# తపస్సు చేయడం వల్ల కలిగే ఫలితమేంటి?



పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలోనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది.

కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు.

చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్ఠమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

**తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం :**

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశానికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది. అప్పుడది గొంగళిపురుగులా కాకుండా అందమైన సీతాకోకచిలుకలా వస్తుంది. ఆకులు, అలములు తినకుండా. పూవుల్లో ఉండే మకరందాన్నే తాగుతుంది. ప్రకృతి ధర్మానికి కట్టుబడి గ్రుడ్లు పెట్టిన మరుక్షణం ఈ సంసార జగత్తులో చిక్కుకోక మరణిస్తుంది. అదీ తపస్సు ఇచ్చే ప్రతిఫలం. అలాగే తపస్సిద్ధి పొందిన మానవుడు ఈ సంసార లంపటంలో చిక్కుకోకుండా భగవన్నామామృత పానంతో తరిస్తాడు

# గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?




గుడికి వెళ్లిన ప్రతివారూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రదక్షిణలు రెండు రకాలుగా చేస్తాం - ఒకటి ఆత్మ ప్రదక్షిణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తాం. అయితే చాలామందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో మనం ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పిస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షిణలు చేయావలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. "మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి తన చుట్టూ తాను ప్రదక్షిణలు చేస్తూ వుంటుంది. భూమి ఈ విధంగా ప్రదక్షిణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షిణలు చేస్తోందా..? అనే విషయం పక్కన బెడితే, భూమి ప్రదక్షిణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షిణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యునినుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షిణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షిణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవును నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు - శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షిణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

**ఎన్నిసార్లు చేయాలి?**

ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడుసార్లు చేయాలని చెబితే, మరికొందరేమో అయిదు లేదా పదకొండు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే.. ఎన్ని ప్రదక్షిణలైనా కానీ అవి బేసిసంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3, 5, 11, ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్లే, ఆ గుడికి సంబంధించిన స్తోత్రం పఠిస్తూ ప్రదక్షిణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షిణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్తోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

# త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?



పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట.త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?

%పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాల నడుమ ఈ ఆలయం కొలువుతీరి ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఈ ఆలయానికి ఆ ప్రాంతంలో ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా రాకపోతే ఆలయ ప్రాంగణంలో ఉండే తేనెటీగలు కుట్టి తరిమేస్తాయని భక్తులు ఇక్కడ ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో మార్లు అక్కడ జరిగిందట. అందుకే భక్తులు ఈ ఆలయానికి వచ్చేటప్పుడు ఎంతో నిష్టగా, త్రికరణ శుద్ధిగా వచ్చి ఆ ఆలయాన్ని దర్శించుకుంటారు. ఇంతకు ఆ ఆలయం ఏంటో%ౌ%. ఆ ఆలయంలో కొలువుతీరిన దేవుడు ఎవరో తెలుసుకోవాలంటే%ౌ% ఈ కథనం చదివేయండి..!

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం భారీగా తరలి వస్తారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆలయానికి వస్తుంటారు. ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఇక్కడ కొలువైన దేవుడిని సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని భక్తులు భావిస్తారు. శ్రీమహావిష్ణు రూపం ఇక్కడ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి రూపంలో వెలసినట్లుగా ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు. స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తుంటారు. కానీ ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా లేకపోతే ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతాలలో ఉన్న తేనెటీగలు వారిని కుట్టి ఆలయ ఆవరణలో నుంచి తరిమేస్తాయని ఇక్కడికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో సార్లు నిరూపితమైందని ఇక్కడికి వచ్చే భక్తులు చెబుతారు.

తేనెటీగలు ముక్కుమ్మడిగా దాడి చేసేటప్పుడు గోవింద గోవింద అంటూ నామస్కరణ చేస్తే ఆ తేనెటీగలు కుట్టవని భక్తులు నమ్ముతారు. అలాగే తేనెటీగలు కుట్టే సమయంలో ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండంలో దిగడం వల్ల కూడా తేనెటీగలు కుట్టవని భక్తులు చెబుతారు. ప్రతి వేసవికాలంలో ఇక్కడ శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. స్వామివారికి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ప్రతి శనివారం ఈ ఆలయం తెరచి ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ఆలయం ఉండడంతో మిగతా రోజుల్లో భక్తులకు అధికారులు అనుమతి ఇవ్వరు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వర్షాలు కురిసిన సమయంలో కూడా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ దర్శనానికి భక్తులకు అనుమతి ఉండదు. ఈ ఆలయానికి గిద్దలూరు నుంచి అంబవరం, వెలుపల్లి గ్రామాల మీదుగా జేపీ చెరువు గ్రామానికి చేరుకోవచ్చు. అంతేకాకుండా రాచర్ల మండలంలోని అన్నం పల్లె గ్రామం మీదుగా కూడా జేపీ చెరువు గ్రామానికి వెళ్ళవచ్చు. ప్రతి శనివారం భక్తులు ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు కూడా నడుపుతుంది.

# రాశిఫలాలు




**మేషం**

విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**వృషభం**

తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**మిథునం**

రుణప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉండకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. స్త్రీలకు స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది.

**కర్కాటకం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృధా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా ఉండటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనంవహించక తప్పదు.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్తపడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా ఉండటం మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే అనారోగ్య బాధలు ఉండవు.

**తుల**

ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

**వృశ్చికం**

వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు.

**ధనుస్సు**

కుటుంబమంతా సంతోషంగా ఉంటారు. గతంలో వాయిదావేసిన పనులన్నీ పూర్తిచేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుంది. స్థిరనివాసం ఉంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ ఫలిస్తాయి. సూక్ష్మ విషయాలను గ్రహిస్తారు.

**మకరం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**కుంభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మీనం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.

# హెపటైటిస్‌ను అరికడదాం


# కాలేయాన్ని కాపాడుకుందాం!

**ఆల్కహాల్ అతిగా తాగేవాళ్లకే కాదు.. దాని జోలికి వెళ్లని వాళ్ల కాలేయం కూడా దెబ్బతింటున్నది.. కారణం.. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు. హెపటైటిస్ వ్యాధి, అది వచ్చే విధానం పట్ల అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. 2030 కల్లా హెపటైటిస్‌ని నిర్మూలించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. దాదాపు పెద్ద దేశాలన్నీ ఇందుకోసం ప్రయత్నిస్తున్నాయి. మనదేశం కూడా నేషనల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ని 2018లో మొదలుపెట్టింది. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రయత్నించాలంటున్నారు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ రావు. ఆయన సేవ్ ద లివర్ ఫౌండేషన్ ద్వారా హెపటైటిస్‌తో యుద్ధం చేస్తున్నారు.**

## ఆయనేమంటున్నారంటే..

సేవ్ ది లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హెపటైటిస్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించాం. ఇందులో జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఐజ మండలంలో హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఆర్ఎంపి డాక్టర్లు నీడిల్‌ని స్టెరిలైజ్ చేయకుండా అందరికీ ఒకే సూది వాడడమే ఇందుకు ప్రధాన కారణం. సురక్షితం కాని లైంగిక సంబంధాలు కూడా కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ జబ్బుల పట్ల అందరం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్లు రావడానికి మద్యం తరువాత రెండో ముఖ్య కారణం హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు. పరీక్షలు చేస్తే తప్ప ఇవి బయటపడవు. దురదృష్టవశాత్తు డాక్టర్లు, హెల్త్‌కేర్ కమ్యూనిటీలో కూడా చాలామందికి హెపటైటిస్ గురించిన అవగాహన లేదు. హెపటైటిస్‌కి పరీక్షలు చేయించడం లేదు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టుకు రిఫర్ కూడా చేయట్లేదు. ముందుగా వీళ్లకు అవగాహన పెరిగితే పబ్లిక్‌లో అవగాహన తీసుకురాగలుగుతారు. ఇప్పుడున్న మందులతో హెపటైటిస్ సిని పూర్తిగా నయం చేయవచ్చు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెపటైటిస్ బిని నివారించవచ్చు.

ఇండియాలో 2 నుంచి 3 శాతం మందిలో హెపటైటిస్ బి, 1 శాతం మందిలో హెపటైటిస్ సి కనిపిస్తున్నాయి. మన తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండలంలో, ఖమ్మం, వైరా మధ్య ఉన్న గ్రామాల్లో హెపటైటిస్ వ్యాధి ఎక్కువగా ఉన్నట్టు సర్వేల్లో తేలింది. ఇక్కడ 2.5 నుంచి 3 శాతం వరకు హెపటైటిస్ సి, 10 నుంచి 14 శాతం మందిలో హెపటైటిస్ సి ఉన్నాయి.




### నిశ్శబ్ద జబ్బు

హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు నిశ్శబ్దంగా లివర్‌ని కబళిస్తాయి. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ వచ్చిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత కొందరిలో వాంతిలో రక్తం పడడం, మలం నలుపు రంగులో రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అప్పటికే లివర్ సిర్రోసిస్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే ముందుగా గుర్తించడానికి హెపటైటిస్ బికి హెచ్‌బిఎస్ యాంటిజెన్ టెస్టు, హెపటైటిస్ సికి యాంటి హెచ్‌సీవీ టెస్టు అందరూ చేయించుకోవాలి. వైరస్ యాక్టివ్‌గా ఉండి, లివర్‌ని డ్యామేజ్ చేస్తుందా లేదా తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్టు, హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) డిఎన్ఎ టెస్టు ఉపయోగపడతాయి. వైరస్ యాక్టివ్‌గా లేకుంటే ప్రతి 6 నెలల నుంచి ఏడాదికి లివర్ ఫంక్షన్ టెస్టు చేయించుకోవాలి. రెగ్యులర్ ఫాలోఅప్‌లో ఉండాలి. వైరస్ యాక్టివ్‌గా ఉంటే సిర్రోసిస్‌కి దారితీయకుండా, క్యాన్సర్ కాకుండా మందులు ఉన్నాయి. హెపటైటిస్ సికి 3 నెలల పాటు, హెపటైటిస్ బికి 5 నుంచి 10 ఏళ్లవరకు మందులు వాడాల్సి ఉంటుంది. హెపటైటిస్ బికి నెలకు వెయ్యి రూపాయలకు మించి కాదు. హెపటైటిస్ సికి 3 నెలలు చికిత్స చాలు. రోజుకు ఒక టాబ్లెట్ వేసుకుంటే చాలు ఇది 99 శాతం నయం అవుతుంది. .

### ఎలా వస్తుంది?

హెపటైటిస్ బి, సి వైరస్‌లు ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తాయి. కలుషిత సిరంజిలు, నీడిల్స్ వాడడం, ఒకరికి వాడిన నీడిల్స్ మరొకరికి వాడితే, లైంగిక సంబంధాల వల్ల, తల్లి నుంచి బిడ్డకు, సర్జరీ చేయడానికి వాడే పరికరాలు సరిగ్గా స్టెరిలైజ్ చేయకపోవడం వంటి వాటి కారణంగానూ వస్తుంది.

### నివారించేద్దాం..

-సర్జరీ చేయడానికి ముందు, ఇతర వైద్య ప్రక్రియలు చేయడానికి ముందు, డయాలిసిస్‌కు ముందు హెపటైటిస్ బి, సి పరీక్షలు చేయించాలి. కొన్ని హాస్పిటల్స్‌లో హెపటైటిస్ ఉన్నవాళ్లకు సెపరేట్ డయాలసిస్ మెషీన్లను వాడుతారు. ఇది అన్ని చోట్ల పాటించాలి.

-గుర్తింపు లేని బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని తీసుకోవడం గానీ, ఇవ్వడం గానీ చేయొద్దు.

-హెపటైటిస్ బికి వ్యాక్సిన్ ఉంది. 3 డోస్‌లు తీసుకుంటే చాలు. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2011 నుంచి అప్పుడే పుట్టిన పిల్లలకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తున్నారు. అంతకుముందు పుట్టిన వాళ్లు అంటే 15 ఏళ్లు దాటిన వాళ్లందరూ 60 ఏళ్ల వయసువాళ్ల వరకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించుకోవాలి.

హెపటైటిస్ బి, సి టెస్టులు చేయించుకోవాలి.

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీల్లో అవగాహన పెంచాలి. వాళ్లు పబ్లిక్‌ని ఎడ్యుకేట్ చేస్తారు.-లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకుంటే లక్షల్లో ఖర్చవుతుంది. హెపటైటిస్ బి,సిలకు ట్రీట్మెంట్ తీసుకుంటే వేలల్లో మాత్రమే ఖర్చవుతుంది. కాబట్టి ఇన్‌ఫెక్షన్ స్థాయిలోనే వీటిని నివారించాలి.

-దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవాళ్ల కోసం ప్రభుత్వం పూనుకోవాలి. ఆరోగ్యశ్రీలో హెపటైటిస్ చికిత్సను కూడా చేర్చితే ఎక్కువమంది లబ్ధి పొందగలుగుతారు. జిల్లా స్థాయిలో హెపటైటిస్ పరీక్షలు, ట్రీట్‌మెంట్ అందుబాటులో ఉండాలి. హెచ్‌ఐవి లాగా భారీ ఎత్తున అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

హెపటైటిస్ సి వచ్చిన వాళ్లలో 20 శాతం మందికి లివర్ సిర్రోసిస్ వస్తుంది. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు. హెపటైటిస్ బి వచ్చినవాళ్లలో 70 నుంచి 80 శాతం మందిలో లివర్ సిర్రోసిస్ రావొచ్చు. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు.

### సేవ్ ది లివర్ ఫౌండేషన్

2017 జనవరి నెలలో హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్ల నివారణే లక్ష్యంగా ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని 100 ప్రాంతాల్లో స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ చేశాం. 30 వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించాం. స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని అవగాహన కలిగించాం. ఐజాలో 300 మంది పాజిటివ్ ఉంటే 20 మందే ట్రీట్‌మెంట్ ఖర్చు భరించగలిగేలా ఉన్నారు.



## నోటి శుభ్రత మాట దేవుడెరుగు బీపీ ఉన్న వారికి మరీ ఇబ్బందులు వ్యాయామం చేసినా ఎటువంటి ప్రయోజనం ఉండదు

**మీకు మౌత్‌వాష్ వాడే అలవాటుందా... అయితే ఇది తప్పక చదవండి!**

ఉదయాన్నే బ్రష్ చేసిన తర్వాత కొందరికి మౌత్‌వాష్ పుక్కిళ్లించడం అలవాటు. నోటి నుంచి దుర్వాసన రాకుండా, ఫ్రెష్‌గా ఉండేందుకు మౌత్ వాష్ వాడుతుంటారు. ఈ అలవాటు మీకూ ఉందా? అయితే తప్పకుండా ఈ కథనం చదవండి. ఎందుకంటే దీనివల్ల ప్రమాదం ఉందంటున్నారు ప్లేమౌత్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ముఖ్యంగా మీరు రోజూ చేసే వ్యాయామం వల్ల పొందే ప్రయోజనం పొందలేకపోగా, మరిన్ని సమస్యలు కొనితెచ్చుకున్నట్టు

ఇలా అవుతుందని చెబుతున్నారు.

వివరాల్లోకి వెళితే...

సాధారణంగా వ్యాయామం చేసిన వెంటనే రక్తపోటు కొంచెం పెరిగి ఆ తర్వాత తగ్గుతూ వస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగి రక్త నాళాలు వ్యాకోచం చెంది శరీరంలోని అవయవాలకు, కండరాలకు తగినంత ఆక్సిజన్ అందడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతారు.వాసోడైలేషన్ అని పిలిచే ఈ ప్రక్రియ వ్యాయామం చేసేటప్పుడు మాత్రమే జరుగుతుందన్నది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. కానీ ఆ తర్వాత కూడా చాలా సమయం ఇది కొనసాగడం శాస్త్రవేత్తలను ఆశ్చర్య పరిచింది. దీంతో ఆసక్తి కొలది వారు జరిపిన పరిశోధనల్లో నోటిలోని ఓ బ్యాక్టీరియా నైట్రేట్లతో జరుపుతున్న రసాయన చర్య ఇందుకు కారణమని స్పష్టమైంది.నైట్రిక్ ఆక్సైడ్ క్షీణించే క్రమంలో నైట్రేట్లు ఏర్పడుతుంటాయి. నోటిలోని కొన్ని రకాల బ్యాక్టీరియా ఈ నైట్రేట్లను కాస్త నైట్రైట్లుగా మార్చి మళ్లీ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి అయ్యేందుకు దోహదపడుతుంది. మౌత్‌వాష్ వాడడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతోంది. దీంతో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిలో తగ్గుదల నమోదవుతోంది. ఇదే వాసోడైలేషన్ ప్రక్రియ కొనసాగడానికి కారణమని తేల్చారు.



## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి – ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.



## ఛాతీమంటకు ఆహార ఔషధం!

ఆహారమే ఔషధం! విచిత్రంగా అనిపించినా– కొన్ని సమస్యలకు మందుల కన్నా మనం తినే తిండే బాగా పనిచేస్తుంది. అధ్యయనాలు సైతం ఈ విషయాన్ని నొక్కిచెబుతున్నాయి. ముఖ్యంగా అసిడిటీ, గుండెల్లో మంటకు కూరగాయలు, పండ్లు అధికంగా గల ఆహారం తీసుకోవటం ఎంతగానో తోడ్పడుతున్నట్టు, ఇది మందుల మాదిరిగానే సమర్థవంతంగా పనిచేస్తున్నట్టు తేలటమే దీనికి నిదర్శనం. తిన్న ఆహారం జీర్ణం కావటానికి మన జీర్ణాశయం ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే ఈ ఆమ్లం కొందరిలో జీర్ణాశయాన్ని దాటుకొని పైకి గొంతులోకి ఎగదన్నుకొని (రిఫ్లక్స్) వస్తుంటుంది. దీంతో ఛాతీలో మంట, గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవటం, విడవకుండా దగ్గు, ముద్ద మింగటంలో ఇబ్బంది, గొంతులో ఏదో తట్టుకున్నట్టు అనిపించటం వంటివి వేధిస్తుంటాయి. రిఫ్లక్స్ సమస్యకు డాక్టర్లు చాలావరకు ఓమిప్రాజోల్ వంటి మందులు ఇస్తుంటారు. కానీ వీటిని దీర్ఘకాలం వాడితే ఎముకలు పెళుసుబారటం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎగదన్నుకొచ్చే ఆమ్లానికి ఆహారంతోనే కళ్లెం వేయటంపై పరిశోధకులు దృష్టి సారించారు. కొందరికి కూరగాయలు, పండ్లు, పప్పులు, పొట్టుతీయని ధాన్యాలు, గింజపప్పులు (నట్స్) ఎక్కువగానూ మాంసం, పాల ఉత్పత్తులు పరిమితంగానూ తీసుకోవాలని సూచించారు. అలాగే ఆమ్లం ఎగదన్నుకు రావటాన్ని ప్రేరేపించే మద్యం, కాఫీ, టీ, చాక్లెట్, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, మసాలాలు, కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పారు. ఇక మరికొందరికి ఆహార నియమాలేవీ లేకుండా మందులు మాత్రమే ఇచ్చి.. ఆరు వారాల తర్వాత ఫలితాలు బేరీజు వేశారు. మందులు వేసుకున్నవారిలో 54% మందిలో ఛాతీలో మంట వంటి లక్షణాలు తగ్గుముఖం పడితే.. కేవలం ఆహార నియమాలు పాటించినవారిలో 63% మందిలో ఇలాంటి లక్షణాలు తగ్గుముఖం పట్టటం విశేషం. అంటే మందుల కన్నా ఆహారమే మరింత బాగా పనిచేసిందన్నమాట. దీంతో మరో ప్రయోజనం ఏంటంటే బరువు కూడా సగటున 4 కిలోల వరకు తగ్గటం! అందువల్ల ఛాతీలోమంటకు ఇలాంటి ఆహార పద్ధతి సమర్థవంతమైన, చవకైన మార్గం కాగలదని నిపుణులు సూచిస్తున్నారు.